నేటి నిజం

తెలుగు దినపత్రిక

ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433

website2:www.netinijam.com2

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ బుధవారం 3-7-2024 NETI NIZAM Telugu Daily, RNI No.52865/93· Postal No. HQ/SD/258/2024-2026 సంపుటి:30 సంచిక:261 పేజీలు:6 వెల: రూ.1/-

ఛత్తీస్‌గఢ్‌లో జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్.. 11 మంది మావోయిస్టులు మృతి

ఛత్తీస్‌గఢ్ జూలై 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స);ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. కూంబింగ్ నిర్వహిస్తున్న భద్రతాబలగాలకు మావోయిస్టులు ఎదురుపడటంతో కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ కాల్పుల్లో 11 మంది మావోయిస్టులు మృతిచెందారు. ఈ విషయాన్ని నారాయణపూర్ ఐజీ సంజయ్ రాజ్ చెప్పారు.ఐజీ తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం మధ్యాహ్నం అంబూజ్‌మడ్‌లోని కోహ్‌కామెటా పోలీస్‌స్టేషన్ పరిధిలో భద్రతాబలగాలు కూంబింగ్ నిర్వహించాయి. ఈ సందర్భంగా అవతలివైపు నుంచి కాల్పులు మొదలవడంతో పోలీసులు ఎదురు కాల్పులు జరిపారు. కాల్పులు ఇంకా కొనసాగుతున్నాయి.

యుపిలో పెను విషాదం..ఆధ్యాత్మిక కేంద్రంలో తొక్కిసలాట..

87 మంది దుర్మరణం

న్యూఢిల్లీ, జులై 2 :ఉత్తర్‌ప్రదేశ్‌లో ఘోర విషాదం చోటు చేసుకుంది. హత్రాస్ తొక్కిసలాట ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకు పెరిగుతోంది. 87 మంది మరణించినట్లు అధికారులు తెలిపారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుండి అందిన లెక్కల ప్రకారం, 50-60 మంది మరణించినట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. మృతుల్లో మహిళలు, చిన్నారులే ఎక్కువగా ఉన్నారు. తొక్కిసలాటలో కనీసం 50 మంది మరణించారని హత్రాస్ జిల్లా కలెక్టర్ ఆశిష్ కుమార్ ధృవీకరించారు, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్నారు. సహాయ కార్యక్రమాలు కొనసాగుతున్నకొద్ది మృతదేహాలు వెలుగు చూస్తున్నాయన్నారు..

హత్రాన్ జిల్లాలో శివుడికి సంబంధించిన ధార్మిక కార్యక్రమం జరిగింది. కార్యక్రమం ముగియగానే, తొక్కిసలాట జరిగింది. మానవ్ మంగళ్ మిలన్ సద్భావనా సమాగం కమిటీ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. అకాస్మత్తులగా తొపులాట జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు చెప్పారు. కార్యక్రమం ముగిసిన తర్వాత అంతా బయటకు వచ్చారని, డ్రెయిన్ పైన రోడ్డు నిర్మించారని, అంతా అందులోపడి ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహాయక చర్యల్ని ముమ్మరం చేయాలని అధికారుల్ని ఆదేశించారు. ఈ ఘటనపై విచారణ కమిటీని ఏర్పాటు చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మరణించిన వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. యుద్ధ ప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలని, క్షతగాత్రులకు సరైన చికిత్స అందించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఎక్స్‌పై పోస్ట్‌లో తెలిపారు. ఇక ప్రధాని మోదీ సైతం ఈ దుర్ఘటనపై దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.. సహాయ కార్యక్రమాలలో పాల్గొనేందుకు ఇద్దరు రాష్ట్ర మంత్రులు లక్ష్మీ నారాయణ్ చౌదరి, సందీప్ సింగ్ లు అక్కడికి చేరుకున్నారు.

హత్రాస్ తొక్కిసలాట ఘటన దిగ్భ్రాంతికి గురిచేసింది : రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

న్యూఢిల్లీ, జులై 2 :ఉత్తరప్రదేశ్‌లోని హత్రాస్ తొక్కిసలాటలో పెద్ద సంఖ్యలో భక్తులు మరణించిన ఘటన తనను తీవ్రగ్భ్రాంతికి గురిచేసిందని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ఆమె ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ ఘటనలో గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ మేరకు ఆమె తన అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు పెట్టారు.

హత్రాస్‌లో జరిగిన ఓ మతపరమైన కార్యక్రమంలో మంగళవారం మధ్యాహ్నం తొక్కిసలాట జరిగింది. రతీభాన్‌పూర్‌లో శివుడికి సంబంధించిన ఆధ్యాత్మిక కార్యక్రమం ముగియగానే స్థానికులు ఒక్కసారిగా వెళ్లేందుకు ప్రయత్నించడంతో తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ తొక్కిసలాటలో 60 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. మరో వంద మందికిపైగా గాయపడ్డారు.

ఇక్కడ కాలు పెట్టాలంటే.. వెన్నులో వణుకు పుట్టాలి - రేవంత్ రెడ్డి

–సామాజిక నేరగాళ్లను తరిమి కొడదాం
–తెలంగాణ ప్రజలు దేనికీ బానిసలు కావొద్దు
–ఇదీ సామాజిక చైతన్య ఉద్యమాల గడ్డ
–డ్రగ్స్, మాదక ద్రవ్యాల ద్వారా సమాజం సర్వ నాశనం
–మర్డర్, రేప్ తీవ్రమైన నేరాలు
–ఇప్పుడు సైబర్ నేరాలు, డ్రగ్స్ పెను సవాళ్లు
–ఇకపై ప్రతి సినిమాకు ముందు రెండు నిమిషాల అవగాహన వీడియో తప్పనిసరి
–ఆ వీడియోలు తీసే బాధ్యత ఆ డైరెక్టర్లకు అప్పగిస్తాం
–పోలీసులకు ప్రతిభ ఆధారిత పదోన్నతులు, ప్రోత్సాహకాలు
–సైబర్ సెక్యూరిటీ వాహనాల ప్రారంభంలో సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, జులై 2 :గంజాయి మత్తులో నేరాలు అధికంగా జరుగుతున్నాయని అభిప్రాయపడ్డారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి . వాటిని అరికట్టేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని పోలీస్ లను కోరారు.. . నేరాలు అరికట్టేందుకు కృషి చేసిన అధికారులకు ప్రత్యేక గుర్తింపునిస్తామని హామీ ఇచ్చారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఆయన నేడు టిజి న్యాబ్, సైబర్ కంట్రోల్ వాహనాలను లాంచనంగా ప్రారంభించారు.. అనంతరం నార్కొటిక్ బ్యూరో ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను తిలకించారు. అనంతరం పోలీస్ ఉన్నతాదికారులతో మాట్లాడుతూ, డ్రగ్స్, సైబర్ క్రైమ్ సమాజాన్ని పట్టి పీడిస్తున్నాయని తెలిపారు. మీడియా కూడా వీటిపై ఫోకస్ పెంచాలని రిక్వెస్ట్ చేశారు.

తెలంగాణ లో నేరస్తులు కాలు పెట్టాలంటే.. వెన్నులో వణుకు పుట్టాలని అన్నారు.. సామాజిక నేరగాళ్లను తరిమి కొట్టాలని పిలుపు ఇచ్చారు రేవంత్ .. ఇది సామాజిక చైతన్య ఉద్యమాల గడ్డ అని అంటూ తెలంగాణ ప్రజలు దేనికీ బానిసలు కావొద్దని హితవు పలికారు. డ్రగ్స్, మాదక ద్రవ్యాల ద్వారా సమాజం సర్వ నాశనమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.

మీరు ఎంతో తీసుకుంటున్నారు? మాకు కొంత ఇవ్వండి..

మర్డర్, రేప్ తీవ్రమైన నేరాలని ఇప్పుడు వాటికి తోడు సైబర్ నేరాలు, డ్రగ్స్ పెను సవాళ్లు గా మారాయన్నారు ముఖ్యమంత్రి. డ్రగ్స్ నియంత్రణ కోసం చిరంజీవి వీడియో సందేశం పంపారని.. డ్రగ్స్ నియంత్రణకు అలాంటి వాళ్లు చాలా మంది ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమాజం నుంచి ఎంతో తీసుకుంటున్న సినిమా వాళ్లు తిరిగి కొంతైనా ఇవ్వాల్సిందే అని రేవంత్ రెడ్డి అన్నారు. సమాజాన్ని కాపాడే బాధ్యత సినీ ఇండస్ట్రీపై ఉందని తెలిపారు. థియేటర్లలో డ్రగ్స్ నియంత్రణ కోసం ఉచితంగా వీడియో ప్రదర్శించాలన్నారు. అలాగే సందేశాత్మకంగా ఉండే వీడియోలు దర్శకులు తీయాలని కోరారు. ప్రతి ప్రతి సినిమాకు ముందు 2ని. అవగాహన వీడియో తప్పనిసరిగా ప్రదర్శించాలని ఎగ్జిబిటర్స్ కోరారు రేవంత్ ..

ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకే వికసిత్ భారత్ : ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, జులై 2 :లోక్‌సభ ఎన్నికల్లో విపక్షాలు ఎన్ని అసత్యాలు ప్రచారం చేసినా వారికి పరాజయం తప్పలేదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై జరిగిన చర్చకు మోదీ మంగళవారం సాయంత్రం లోక్‌సభలో బదులిస్తూ పలు అంశాలపై ప్రసంగించారు. ప్రజలు తమ పాలన, ట్రాక్ రికార్డు చూశారని చెప్పారు. తమ పదేండ్ల హయాంలో 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి బయటపడ్డారని అన్నారు. అవినీతిని ఏమాత్రం సహించకుండా పరిపాలన సాగిస్తున్నామని చెప్పారు.

ప్రపంచవ్యాప్తంగా ఈ దశాబ్దంలో భారత్ ఖ్యాతి పెరిగిందని వివరించారు. రాష్ట్రపతి ప్రసంగంలో వికసిత్ భారత్ లక్ష్యాలను వివరించారని, ఈ దిశగా తమ ప్రస్థానం సాగుతుందని స్పష్టం చేశారు. నేషన్ ఫస్ట్ అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. సభలో నిన్న, ఇవాళ రాష్ట్రపతి ప్రసంగంపై పలువురు ఎంపీలు తమ అభిప్రాయాలను వెల్లడించారని, వీరిలో కొందరు తొలిసారి ఎంపీలు అయినవారు కూడా ఉన్నారని తెలిపారు.

వీరు పార్లమెంట్ నిబంధనలను అనుసరిస్తూ అనుభవం కలిగిన పార్లమెంటేరియన్లలా వ్యవహరించడం సంతోషకరమని చెప్పారు. వీరు తొలిసారి చట్టసభలకు ఎన్నికైన సభ హుందాతనాన్ని పెంచేలా ప్రవర్తించారని ప్రశంసించారు. వారి అభిప్రాయాలతో చర్చను మరింత ఫలప్రదం చేశారని పేర్కొన్నారు. లౌకిక వాదం అంటే సామాజిక న్యాయం పాటించడమని ప్రధాని మోదీ చెప్పుకొచ్చారు. దేశ ప్రజలు తమపై భరోసా ఉంచారని అన్నారు. వికసిత్ భారత్‌తో ప్రజల ఆకాంక్షలు నెరవేరతాయని అన్నారు. తమ ప్రభుత్వ పథకాలు సామాన్యులకు చేరుతున్నాయని చెప్పారు.

ప్రధాని ప్రసంగాన్ని అడ్డుకున్న విపక్షాలు

ప్రధాని నరేంద్ర మోదీ విపక్షాల నిరసనల మధ్యే తన ప్రసంగాన్ని కొనసాగించారు. మణిపూర్, నీట్ అంశాలపై మాట్లాడాలని విపక్ష సభ్యులు డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. మోదీ ప్రసంగానికి ప్రతిపక్ష సభ్యులు పదేపదే అడ్డుతగిలారు. విపక్ష సభ్యుల తీరుపై లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. సభ్యులను వెల్‌లోకి పంపేలా విపక్ష నేతలు వ్యవహరించడం సరైంది కాదని హితవు పలికారు.

లోక్‌సభ నిరవధిక వాయిదా

న్యూఢిల్లీ, జులై 2 :18వ లోక్‌సభ సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చకు ప్రధాని నరేంద్ర మోదీ బదులిచ్చిన అనంతరం సభను నిరవధికంగా వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు. జులై 24న ప్రారంభమైన 18వ లోక్‌సభ తొలి సమావేశాలు వాడివేడిగా సాగాయి. ఈ సమావేశాల్లో నీట్ వివాదం, మణిపూర్ అల్లర్లపై చర్చకు విపక్షాలు పట్టుబట్టాయి.

మోదీ సర్కార్ లక్ష్యంగా విపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శలతో విరుచుకుపడ్డారు. రాహుల్ వివాదాస్పద వ్యాఖ్యలను స్పీకర్ ఆదేశాలతో రికార్డుల నుంచి తొలగించినట్టు లోక్‌సభ సెక్రటేరియట్ ప్రకటించడం పెను దుమారం రేపింది. తన వ్యాఖ్యలను పునరుద్ధరించాలని రాహుల్ గాంధీ లోక్‌సభ స్పీకర్‌కు లేఖ రాశారు. మోదీ ప్రభుత్వం విపక్ష నేతలపై ఈడీ, సీబీఐ దాడులతో వేధింపులకు గురిచేస్తోందని రాహుల్ విమర్శించారు.

ఎన్డీయే హయాంలో ప్రజాస్వామ్యం, రాజ్యాంగం ప్రమాదంలో పడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. మరోవైపు విపక్షాల విమర్శలను ప్రధాని నరేంద్ర మోదీ తిప్పికొట్టారు. లోక్‌సభ ఎన్నికల్లో విపక్ష కూటమి అసత్యాలను ప్రచారం చేసినా పరాజయం తప్పలేదని ఎద్దేవా చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఈ దశాబ్దంలో భారత్ ఖ్యాతి పెరిగిందని వివరించారు.

రాష్ట్రపతి ప్రసంగంలో వికసిత్ భారత్ లక్ష్యాలను వివరించారని, ఈ దిశగా తమ ప్రస్థానం సాగుతుందని స్పష్టం చేశారు. నేషన్ ఫస్ట్ అనే నినాదంతో ముందుకు సాగుతున్నామని చెప్పారు. సభలో నిన్న, ఇవాళ రాష్ట్రపతి ప్రసంగంపై పలువురు ఎంపీలు తమ అభిప్రాయాలను వెల్లడించారని, వీరిలో కొందరు తొలిసారి ఎంపీలు అయినవారు కూడా ఉన్నారని తెలిపారు.

నూతన సభ్యుల ప్రమాణం

ఈ సెషన్‌లో తొలుత నూతనంగా ఎన్నికైన సభ్యుల ప్రమాణ స్వీకారం జరగ్గా, ఆపై ప్రొటెం స్పీకర్‌గా నియమితులైన బీజేపీ సీనియర్ ఎంపీ భర్తృహరి మహతాబ్ కొత్తగా ఎన్నికైన లోక్‌సభ సభ్యులతో ప్రమాణం చేయించారు. లోక్‌సభ నూతన స్పీకర్‌గా ఓం బిర్లా ఎన్నికయ్యారు. ఇక రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం పార్లమెంటు ఉభయ సభల ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించారు.

జగన్నాథ రథయాత్రకు భారీ ఏర్పాట్లు.. రెండ్రోజులు సెలవు ప్రకటించిన ఒడిషా సర్కార్

న్యూఢిల్లీ, జులై 2 : పూరీ జగన్నాథ రథయాత్రకు చేపట్టిన భారీ ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయని ఒడిషా సీఎం మోహన్ చరణ్ మాఝీ వెల్లడించారు. రథయాత్ర సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజులు సెలవు దినాలను సీఎం ప్రకటించారు. జులై 7న అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే జగన్నాథ రథయాత్రకు విస్తృత ఏర్పాట్లు చేశామని, ఇవన్నీ ఓ కొలిక్కి వస్తున్నాయని వెల్లడించారు. ఏర్పాట్లపై తాను ఉన్నతాధికారులతో ఈరోజు అత్యున్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించానని చెప్పారు.

రథయాత్రకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని సంబంధిత శాఖల అధికారులు తెలిపారని, ఉత్సవాలు అత్యంత భారీగా జరుగుతుండటంతో రాష్ట్రంలో రెండు రోజుల పాటు సెలవలు ప్రకటించాలని నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. రథయాత్ర వేడుకల్లో రాష్ట్రపతి పాల్గొనడం అసాధారణమని, ఈ ఏడాది రథయాత్రలో పాల్గొనేందుకు రాష్ట్రపతి సంసిద్ధత వ్యక్తం చేయడం తమకు గర్వకారణమని ఆయన పేర్కొన్నారు.

ఇక కోట్లాది మంది భక్తులు తరలివచ్చే ఈ యాత్రకు ఎంతో ప్రాధాన్యత ఉంది. ఏటా ఆషాడ శుద్ధ తదియ రోజున జరిగే ఈ రథయాత్రను వీక్షించేందుకు దేశం నలుమూలల నుంచీ భక్తులు తరలివస్తుంటారు. జులై 7న పూరీ జగన్నాథ స్వామి రథయాత్ర ఉత్సవం జరగనుండగా ఈసారి ఒకే రోజున నవయవ్వన వేడుక, నేత్రోత్సవం, ఘోషయాత్ర నేత్రపర్వంగా నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు జరుగుతున్నాయి.

రథయాత్ర ప్రత్యేకతలివే..

పూరీ ఆలయ ఆధ్వర్యంలో జరిగే ఉత్సవాలన్నింటికల్లా ప్రత్యేకమైనది జగన్నాథ రథయాత్ర. దేశంలో పూరీ జగన్నాథ రథయాత్ర అత్యంత ప్రాముఖ్యత సంతరించుకుంది. ఈ ఉత్సవం ప్రతీ సంవత్సరం జూన్ లేదా జూలై నెలల్లో నిర్వహిస్తారు. ఈ రథయాత్రలో శ్రీకృష్ణుడు, బలరాముడు, సుభద్ర విగ్రహాలను పూరీ నగర వీధుల్లో ఊరేగిస్తారు.

ఈ రథం దాదాపు 45 అడుగుల ఎత్తు, 35 చదరపు అడుగుల వైశాల్యం కలిగి ఉంటుంది. దీనికి ఏడు అడుగుల వ్యాసం కలిగిన 16 చక్రాలు ఉంటాయి. దాదాపు నాలుగు వేల మంది భక్తులు కలిసి ఈ రథాన్ని లాగుతారు. నేత్రపర్వంగా సాగే ఈ ఉత్సవాన్ని వీక్షించేందుకదేశం నలుమూలల నుంచి భక్తులు లక్షలాదిగా తరలి వస్తారు. ప్రతి యేటా కొత్త రథాన్ని తయారు చేయడం ఇక్కడి ప్రత్యేకత. ఈ యాత్ర పూరీ నుండి గుండిచా దేవాలయం వరకు సాగుతుంది.

వర్షాకాలంలోనూ బొగ్గు ఉత్పత్తి తగ్గొద్దు.. జీఎంలకు సింగరేణి సీఎండీ బలరామ్ ఆదేశం

హైదరాబాద్, జులై 2 :ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవాలని సింగరేణి సీఎం ఎన్ బలరామ్ అన్నారు. వర్షాకాలంలోనూ ఉత్పత్తికి విఘాతం కలుగకుండా రోజుకు 2లక్షల టన్నుల ఉత్పత్తి చేస్తూ రవాణా చేయాలని.. రోజుకు 13లక్షల క్యూబిక్ మీటర్ల బర్డెన్‌ను తొలగించాలని జీఎంలను ఆదేశించారు. హైదరాబాద్‌లోని సింగరేణి భవన్‌లో ఆయన సంస్థ డైరెక్టర్లు, ఏరియా జీఎంలతో ఉత్పత్తి, నూతన ప్రాజెక్టులు, అడ్రియాల లాంగ్‌వాల్ ప్రాజెక్టు, ఇతర కంటిన్యూయస్ మైన్స్ పనితీరుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. వర్షాకాలంలో ఉత్పత్తికి నష్టం వాటిల్లకుండా హాల్ రోడ్లను ఎప్పటికప్పుడు పటిష్టం చేసుకోవాలని.. క్వారీల్లో నిలిచిన వర్షం నీటిని పంపింగ్ చేయాలని, ఏదైనా షిఫ్ట్‌లో వర్షంతో ఉత్పత్తికి నష్టం కలిగితే మరుసటి షిఫ్ట్‌లో భర్తీ చేయాలని సూచించారు.

ఉత్పత్తి లక్ష్యాన్ని చేరుకోవడానికి అన్ని ఏరియాలకు అవసరమైన యంత్రాలను, ఓవర్ బర్డెన్ తొలగించడానికి ఏజెన్సీల నియామకం పూర్తి చేశామని, ఏరియా యాజమాన్యాలు మరింత శ్రద్ధ వహిస్తూ లక్ష్యాలు సాధించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సింగరేణి సంస్థ రానున్న ఐదేళ్లలో 100 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని చేరుకునే దిశగా ప్రణాళికలు సిద్ధం చేసుకుందన్నారు. ఇందులో మరో 5 ఏళ్లలో మొత్తం 10 గనులు ప్రారంభించుకోవాల్సిన అవసరం ఉందని, దీనికి సన్నాహాలు ముమ్మరం చేయాలన్నారు. ఈ ఏడాది మరో మూడు నెలల్లో ఒడిశా రాష్ట్రంలోని నైనీ బొగ్గు బ్లాక్ నుంచి ఉత్పత్తి ప్రారంభమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. గనులకు సంబంధించిన మిగిలిన అనుమతులు, ఏర్పాట్లను సమయానుకూలంగా పూర్తి చేయాలన్నారు. ఉద్యోగులందరూ తమకు కేటాయించిన 8 గంటల పూర్తి సమయం పనిచేసే విధంగా వారిని చైతన్యం చేయాలని, ఈ విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. సమీక్ష సమావేశంలో వివిధ విభాగాల డైరెక్టర్లు డీ సత్యనారాయణరావు, ఎన్‌వీకే శ్రీనివాస్, జీ వెంకటేశ్వర్‌రెడ్డి, దేవేందర్, సీపీపీ జీఎం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త చట్టం ప్రకారం ఎక్సైజ్ శాఖలో తొలి కేసు నమోదు.. రెండు కిలోల గంజాయి పట్టివేత

హైదరాబాద్, జులై 2 : కొత్తగా అమలులోకి వచ్చిన నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్ (ఎన్‌డీపీఎస్) కింద మేడ్చల్ ఎక్సైజ్ ఈఎన్ పరిధిలో తొలి కేసు నమోదైంది.

వైజాగ్‌కు చెందిన విజయలక్ష్మి.. విశాఖ నుంచి హైదరాబాద్‌కు గంజాయి తీసుకొచ్చి విక్రయిస్తున్నట్లు ఎక్సైజ్ శాఖ పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీంతో మేడ్చల్ డీటీఎఫ్ ఎస్ఐ పవన్ కుమార్ రెడ్డి తన సిబ్బందితో కలిసి ఫతేనగర్ – బాలానగర్ వెళ్లే మార్గంలో స్టైలో ఓవర్ల కింద వాహనాల తనిఖీలు నిర్వహించారు.

విజయలక్ష్మి ప్రయాణిస్తున్న బైక్‌ను పోలీసులు తనిఖీలు చేశారు. ఆమె వద్ద 2.1 కిలోల గంజాయి పట్టుబడింది. ఎన్‌డీపీఎస్ పరిధిలోకి ఈ కేసు రావడంతో కొత్త చట్టం ప్రకారం వీడియో తీసి, కేసు నమోదు చేసినట్లు సీఐ నర్సిరెడ్డి తెలిపారు. ఈ కేసులో విజయలక్ష్మితో పాటు రంగారెడ్డి జిల్లా మాడుగుల గ్రామానికి చెందిన సాయి తేజను అరెస్టు చేశారు. మేడ్చల్ ఈఎస్ ఎస్‌కే ఫజియోద్దీన్, ఏఈఎస్ మాధవయ్య.. ఎస్ఐ పవన్ కుమారెడ్డి, సిబ్బంది చెన్నయ్య, జ్యోతి, వెంకటేశ్వర్ రావును అభినందించారు.



నేటి కందం– నేటికీ అందం

పలు విధములు పరదేశీ
యులు బాధింపంగ యువత యుద్రేకముతో
తలకొనగా.. పోలీసులు
తిలకును బంధించినారు దృష్టి మరల్పన్

(3-7-1908 బాలగంగాధర తిలక్ ను పోలీసులు అరెస్టు చేసినరోజు)

–రాధశ్రీ
సెల్:9494481210

ప్లాస్టిక్ నిషేధ అమలు సాధ్యమేనా?.!

ప్రజారోగ్య పరిరక్షణ, సకల ప్రాణికోటి రక్షణ, దేశవాసుల సంక్షేమం, దేశ సుస్థిరాభివృద్ధి, మానవాళి సుఖ జీవనానికి బాటలు వేసే ప్లాస్టిక్ నిషేధమనే ముఖ్య నిర్ణయాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం సంతోషదాయకం. అతి ప్రమాదకర 'సింగిల్ యూజ్ ప్లాస్టిక్ (ఒకేసారి వాడి పడేసే ప్లాస్టిక్)' వాడకాన్ని నిషేధిస్తూ భారత కేంద్ర ప్రభుత్వం ఆలస్యంగానైనా (01 జూలై 2022 నుంచి) నిర్ణయం తీసుకోవడం బహు ఆనందకరం, సదా అభినందనీయం. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం విధించిన 100 దేశాల జాబితాలో ఇండియా 94వ స్థానంతో చేరినట్లు అయ్యింది. గతంలో కూడా ప్రభుత్వం ప్లాస్టిక్ నియంత్రణకు ప్రయత్నించడం జరిగినా ఆశించిన ఫలితాలు అమలులో కనిపించలేదు.

ప్రాణికోటి మనుగడ ప్రశ్నార్థకం:

భూమండలానికి, జీవకోటి మనుగడకు ప్రశ్నార్థకంగా మారిన ప్లాస్టిక్ భూతాన్ని తరిముతూ దేశంలోని 140 కోట్ల భారతీయ ప్రజల ఆయురారోగ్యాలను కాపాడుటలో ఈ నిర్ణయం ప్రముఖ పాత్రను వహిస్తుందనటంలో అతిశయోక్తి లేదు. దేశవ్యాప్తంగా మహా నగరాలు, పట్టణాలు, వీధులు, నాలాలు, పల్లెలు, నదులు, మహాసముద్రాలు నేడు గరళ ప్లాస్టిక్ అవశేషాలతో నిండిపోయి ఉండడంతో ప్రజలు, సకల జీవుల ఉనికి ప్రమాదంలో పడుతున్నది.

నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు:

ప్లాస్టిక్ స్ట్రాలు, థర్మకోల్, డిస్పోజబుల్ ప్లాస్టిక్, కప్స్, గ్లాసెస్, ఇయర్ బడ్స్, ఐస్‌క్రామ్ కప్స్, స్వీట్ బాక్సులు, కత్తులు, పివిసి బ్యానర్లు, ప్లేట్లు, స్ట్రాలు, ట్రేలు, స్పూన్లు, బెలూన్లకు వాడే ప్లాస్టిక్ స్టిక్స్, ప్లాస్టిక్ జెండాలు, ప్లాస్టిక్ అలంకార సామాగ్రి, సిగరెట్ పెట్టెలు లాంటి 19 రకాల సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల వినియోగ ఉత్పత్తులను నిషేధించడం ముదావహం. నేడు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తులను తయారు చేసినా, నిల్వ ఉంచినా, పంపిణీ చేసినా, విక్రయించినా చట్ట వ్యతిరేకం, దండనీయమని తెలుసుకోవాలి.

గరళ ప్లాస్టిక్‌తో సహజీవనం:

ఇండియాలో ఏడాదికి దాదాపు 14 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వినియోగం కావడం, అనంతరం కాలుష్య భూతంగా మారడం చూస్తున్నాం. వాడి పడేసిన జీవ విచ్ఛిన్నం చెందని ప్లాస్టిక్ వ్యర్థాలను సురక్షితంగా పారవేయగల యంత్రాంగం లేకపోవడంతో ప్లాస్టిక్ విష వ్యర్థాలతో మానవాళి సహజీవనం చేయాల్సిన అగత్యం ఏర్పడింది. 1950 నుంచి నేటి వరకు భారత దేశవ్యాప్తంగా 8.3 బిలియన్ టన్నుల ప్లాస్టిక్ ఉత్పత్తి కావడం, దీనిలో కనీసం 60 శాతం నేల, నీటిలో నిక్షిప్తం కావడంతో ప్రాణుల మనుగడకే ముప్పు ఏర్పడింది. ఐరాస అంచనాల ప్రకారం దాదాపు 100 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు సముద్ర జలాలను చేరి జలచరాలకు ప్రాణాంతకంగా మారడం చూస్తున్నాం. పలు జలచరాలు, ఇతర జంతువుల శరీరాల్లోకి మైక్రో ప్లాస్టిక్ చేరి అనారోగ్య కారణంగా మారడం వాస్తవమని శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. ఈ ప్లాస్టిక్ వ్యర్థాలు జీవ విచ్ఛిన్నం కావడానికి కనీసం 100 ఏండ్లు అయినా పడుతుందని గమనించాలి. క్రమంగా, దశల వారీగా డిస్పోజబుల్ ప్లాస్టిక్ వినియోగాన్ని కట్టడి చేసే ప్రయత్నాలు జోరందుకోవడం హర్షదాయకం. నేటి సమాజం విరివిగా వాడుతున్న ప్లాస్టిక్ బ్యాగులు, బాటిల్స్ నిషేధం కూడా తీసుకురావాలని కోరుకుందాం, సహకరిద్దాం. ప్లాస్టిక్ నిషేధ నిర్ణయంతో నిరుద్యోగం, ద్రవ్యోల్బణం పెరుగుతాయని ప్లాస్టిక్ ఉత్పత్తిదారులు కుటిల విజ్ఞాపనలు చేయడం హాస్యాస్పదం, స్వార్థపూరితంగా తోస్తున్నది.

ప్రపంచ సమస్యగా ప్లాస్టిక్ కాలుష్యం:

అగ్నికి ఆజ్యం పోసినట్లు 2060 నాటికి 1.2 బిలియన్ టన్నుల ప్లాస్టిక్ వస్తువుల ఉత్పత్తికి శిలాజ ఇంధనాలు వాడడంతో కార్బన్ ఉద్గార సంక్షోభానికి ఊతం ఇవ్వడమే కాకుండా సాలీనా 1 బిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలకు జననానికి కారణం అవుతుందని నిపుణులు వాపోతున్నారు. ఐరాస పర్యావరణ కార్యక్రమం (యూయన్‌ఈపి – యూయన్ ఎన్విరాన్‌మెంటల్ ప్రోగ్రామ్) అంచనా ప్రకారం నిమిషానికి ఒక మిలియన్ ప్లాస్టిక్ బాటిల్స్ అమ్ముడు పోవడంతో పాటు సాలీనా 5 ట్రిలియన్ల ప్లాస్టిక్ సంచులు ప్రపంచవ్యాప్తంగా వినియోగించ బడుతున్నాయి. మె?త్తం ప్లాస్టిక్ ఉత్పత్తుల్లో 50 శాతం ఒకేసారి వాడి నిర్దాక్షిణ్యంగా పడేయడం (సింగిల్ యూజ్) జరుగుతోందని, ప్లాస్టిక్ సమస్య ప్రపంచ సమస్యగా అవతరించడం చూస్తున్నాం. ప్లాస్టిక్ కట్టడికి ప్రపంచ దేశాలు సత్వరమే నడుం బిగించాల్సిందే. జనవరి 2022లో ఫ్రాన్స్ ప్రభుత్వం పండ్లు, కూరగాయలు, వస్తు ప్యాకింగ్‌ల్లో ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడం శుభ పరిణామం, అనుసరణీయమని గమనించాలి.

ప్లాస్టిక్ నిషేధ చట్టం అమలు:

నేడు భారత ప్రభుత్వం తీసుకున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధాన్ని క్షేత్రస్థాయిలో కఠిన పర్యవేక్షణతో ఖచ్చితంగా అమలు చేయాల్సి ఉంది. భారత్‌లోని అన్ని రాష్ట్రాలు ప్రమాదకర గుట్కా ఉత్పత్తుల తయారీ, నిల్వ, పంపిణీ, అమ్మకాలను నిషేధించినా నేడు మారుమూల గ్రామాల్లో సహితం అక్రమ సప్లై చైన్ల ద్వారా గుట్కా అమ్మకాలు యద్ధేచ్ఛగా జరగడం బహిరంగ రహస్యమని మనకు తెలుసు. ప్లాస్టిక్ ఉత్పత్తి పలు దశల్లో 8000 వరకు రసాయనాలు కలుపుతారని, వీటిలో కొన్ని అత్యంత విషపూరితమని, భూతాపానికి దోహదపడతాయని గుర్తించబడింది. దేశ హితం కోరి, జీవకోటి మనుగడకు గొడుగులు పడుతూ వ్యాపారులు, ఉత్పత్తిదారులు, పంపిణీ యంత్రాంగం, వినియోగదారులు ఈ నిషేధ విజయానికి తమ తమ చేయూతల్ని అందించాల్సి ఉంది. దశాబ్దాలుగా వినియోగదారులు ప్లాస్టిక్ ఉత్పత్తుల వాడకానికి అలవాటు పడ్డారు. సామాన్య ప్రజానీకానికి ప్లాస్టిక్ గరళ ప్రభావాలను అవగాహన కల్పిస్తూ పేపర్, నూలు, స్టీల్ పాత్రల వాడకాన్ని ప్రోత్సహిస్తేనే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ఉత్పత్తుల నిషేధం సత్ఫలితాలను ఇస్తుందని గమనించాలి.

అధికార యంత్రాంగాలు అలసత్వం, అధికారుల కొరత, అవినీతి చేతులు, వ్యాపారుల అక్రమ క్రియలు, రహస్య ఉత్పత్తులు/నిల్వలు, వినియోగదారుల నిర్లక్ష్యం లాంటి కారణాలతో నిషేధ అమలుకు తూట్లు పొడవరాదు. నిషేధాజ్ఞలు ఉల్లంఘిస్తే పర్యావరణ పరిరక్షణ చట్టం, 1986 సెక్షన్ 15 ప్రకారం ఒక లక్ష వరకు ఫైన్, 5 ఏండ్ల వరకు జైలు శిక్ష లేదా రెండు ఏకకాలంలో విధించవచ్చనే విషయాలను బహుళ ప్రచారం చేయాలి.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధ అమలుకు కఠిన నిర్ణయాలు తీసుకుంటూ, బాధ్యతగల పౌరులుగా రేపటి తరానికి ఆరోగ్యకరమైన భూగోళాన్ని, పరిశుద్ధ జల నిధులను, స్వచ్ఛమైన గాలిని ప్రకృతి ప్రసాదంగా అందిద్దాం. జీవుల నివాసానికి ఒకే భూమి ఉందని, నివాసయోగ్యతగల మరో ప్రత్యామ్నాయ గ్రహం లేదని కళ్లు తెరుద్దాం, ప్లాస్టిక్ గరళ భూతాన్ని పారద్రోలుదాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి,
99497 00037

రేవులు-నౌకాయానం-జలమార్గాల భాగస్వాములతో నిర్మాణాత్మక బడ్జెట్ పూర్వ సమావేశం నిర్వహించిన శ్రీ సర్బానంద సోనోవాల్

న్యూఢిల్లీ, జులై 2 : కేంద్ర బడ్జెట్ తయారీ నన్నాహకాల్లో భాగంగా ఓడరేవులు-నౌకాయానం-జలమార్గాల శాఖ మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ ఇవాళ న్యూఢిల్లీలో ఈ రంగం సంబంధిత వివిధ భాగస్వాములతో నిర్మాణాత్మక బడ్జెట్ పూర్వ సమావేశం నిర్వహించారు. దేశంలోని పలు రంగాల నిపుణులు, భాగస్వాముల నుంచి విలువైన సూచనలు-సలహాలు స్వీకరించడం లక్ష్యంగా సార్వత్రిక చర్చకు సౌలభ్యం కల్పిస్తూ ఈ సమావేశం ఏర్పాటు చేయబడింది.

దేశాభివృద్ధి ప్రధానంగా సహకారపూరిత వాతావరణం ఏర్పరచడంతోపాటు సూచనలు-సలహాలను పంచుకునేలా భాగస్వాములను ప్రోత్సహించడంలో ప్రభుత్వ నిబద్ధతను ఈ సందర్భంగా శ్రీ సర్బానంద సోనోవాల్ విశదీకరించారు. అలాగే ఎగుమతి-దిగుమతి (ఎగ్జిమ్) వాణిజ్యం పెంచడంసహా ఆర్థిక వృద్ధికి తోడ్పడే సుస్థిర, అంతర్జాతీయ స్థాయి సముద్ర-అంతర్గత జలమార్గాల మౌలిక సదుపాయాల అభివృద్ధికి తమ శాఖ కట్టుబడి ఉందని ఆయన తెలిపారు.

భారత సముద్ర రంగ బలోపేతంలో భాగంగా సుస్థిర, అంతర్జాతీయ స్థాయి మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారిస్తూ అనేక వ్యూహాత్మక కార్యక్రమాలకు కేంద్ర ఓడరేవులు-నౌకాయానం-జలమార్గాల మంత్రిత్వ శాఖ నేతృత్వం వహిస్తోంది. ఈ దిశగా చేపట్టిన ప్రధాన కార్యక్రమాల్లో ?5100 కోట్ల విలువైన 'సాగరమాల ప్రాజెక్ట్', నౌకా నిర్మాణ కేంద్రాల (షిప్‌యార్డ్)కు చేయూతనిచ్చే 'షిప్‌బిల్డింగ్ ఫైనాన్షియల్ అసిస్టెన్స్ పాలసీ' వంటివి ఉన్నాయి. అలాగే 'హరిత నౌక' కార్యక్రమం పేరిట అంతర్గత జలమార్గాలలో హరిత ఇంధన రవాణాను ప్రోత్సహిస్తోంది. మరోవైపు సముద్ర రంగ అభివృద్ధి నిధి (మారిటైమ్ డెవలప్‌మెంట్ ఫండ్-ఎండిఎఫ్), 'షిప్ ఓనింగ్ అండ్ లీజింగ్ ఎంటిటీ (ఎస్ఓఎల్ఇ-సోల్) కింద ఓడల కొనుగోలు-భారతీయ యాజమాన్యం పెంపు నిమిత్తం ఆర్థిక సహాయం అందిస్తోంది. అదేవిధంగా గణనీయ ఉపాధి సృష్టితోపాటు నిర్వహణ సామర్థ్యం పెంపు లక్ష్యంగా 'వదావన్ మెగా ట్రాన్సిష్‌మెంట్ పోర్ట్', 'గలాథియా బే ట్రాన్స్‌షిప్‌మెంట్ పోర్ట్' వంటి ప్రధాన ప్రాజెక్టులు సిద్ధమవుతున్నాయి. నౌకాయానాన్ని మూడు రెట్లు పెంచడం ధ్యేయంగా 'క్రూజ్ ఇండియా మిషన్', 'ఒడిషా వాటర్‌వే డెవలప్‌మెంట్' కింద జాతీయ జలమార్గం-5 (ఎన్‌డబ్ల్యూ-5) ద్వారా సరకు రవాణా అవకాశాలను అన్వేషిస్తోంది. వీటన్నిటితోపాటు పన్నులు-జీఎస్టీలో విధాన సంస్కరణలు, నౌకానిర్మాణానికి మద్దతు, హరిత కార్యక్రమాలు వంటివి ఆర్థిక వృద్ధి, పర్యావరణ సుస్థిరతపై మంత్రిత్వ శాఖ నిబద్ధతను చాటడంతోపాటు సముద్ర రంగంలో భారత్ పోటీతత్వాన్ని మెరుగుపరుస్తుంది.సమావేశం అనంతర మంత్రి శ్రీ సర్బానంద సోనోవాల్ మాట్లాడుతూ- "మా భాగస్వాములు ఇందులో ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. వారినుంచి ఎన్నో విలువైన సూచనలు-సలహాలు అందడం అభినందనీయం. ఈ స్వేచ్ఛా పూర్వక చర్చలు ఓడరేవులు-నౌకాయానం-జలమార్గాల మంత్రిత్వ శాఖకు ఇతోధికంగా తోడ్పడే భిన్న దృక్కోణాలను ఆవిష్కరించాయి. గౌరవనీయ ప్రధానమంత్రి లక్షించిన 'ఎంఐవి-2030', అమృతకాల సంకల్పం-2047' దిశగా మరింత సమగ్ర, వృద్ధి-చోదక బడ్జెట్ రూపకల్పనకు ఈ కసరత్తు దోహదం చేస్తుందనడంలో సందేహం లేదు" అని వివరించారు.

అలాగే "ఆర్థిక వృద్ధి.. పర్యావరణ సుస్థిరతలను పెంచే బలమైన సముద్ర పర్యావరణ వ్యవస్థ రూపకల్పనపై ప్రభుత్వం దృష్టి సారించింది. ఈ మేరకు 'వదావన్ మెగా ట్రాన్సిష్‌మెంట్ పోర్ట్', 'క్రూజ్ ఇండియా మిషన్' వంటి కార్యక్రమాలతో దేశాన్ని ప్రపంచ సముద్ర కూడలిగా రూపుదిద్దాలని మా శాఖ లక్ష్య నిర్దేశం చేసుకుంది" అని మంత్రి తెలిపారు. అంతేకాకుండా వృద్ధికిగల అవకాశాల గుర్తింపు, సవాళ్ల పరిష్కారం, దేశ ప్రగతికి విసూత్న మార్గాన్వేషణ తదితరాలపైనా చర్చల సందర్భంగా దృష్టి కేంద్రీకరించారు. భారతదేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చే లక్ష్యంతోపాటు 'ఎంఐవి-2030', అమృతకాల సంకల్పం-2047'లకు అనుగుణంగా ఈ చర్చలు సాగాయి. ఈ మేరకు బలమైన ఆర్థిక వ్యవస్థ, ఉజ్వల సంస్కృతి, విశేష అంతర్జాతీయ ప్రాచుర్యం, వర్ధమాన నౌకాయాన రంగం తదితరాలతో కూడిన శక్తిమంతమైన భారతదేశానికి రూపమివ్వడంపై చర్చల సందర్భంగా భాగస్వాములు దృష్టి పెట్టారు.

ఈ సమావేశంలో (ఆన్‌లైన్ సహా) 150 భాగస్వామ్య సంస్థల ప్రతినిధులు చురుగ్గా పాల్గొన్నారు. వీరిలో ప్రధాన ఓడరేవులు, నౌకాయాన రంగం, అంతర్గత జలమార్గాల ప్రాధికార సంస్థ (ఐడబ్ల్యుఎఐ), నౌకాయాన డైరెక్టరేట్ జనరల్ (డిజి షిప్పింగ్), ఫిక్కి (ఎఫ్ఐసిసిఐ), సిఐఐ, భారత జాతీయ నావికా సిబ్బంది సంఘం, అసోచామ్, భారత నౌకానిర్మాణ కేంద్రాల సంఘం, మియాస్క్, డిపి వరల్డ్, జెఎంబక్షి, టిసిఐ సీవేస్, ఎంఎన్‌సి తదితర సంస్థలకు చెందిన వారున్నారు. దేశ ఆర్థిక వృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన వంటి అనేక కీలకాంశాలపై వీరంతా తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా పంచుకున్నారు.

దేశ బడ్జెట్ రూపకల్పనలో ప్రభుత్వ చిత్తశుద్ధిని ఇలాంటి బడ్జెట్ పూర్వ సమావేశాలు ప్రతిబింబిస్తాయి. విభిన్న సమూహాల అభిప్రాయాలు, సూచనలు, సలహాలు స్వీకరించడంలో ప్రభుత్వ నిబద్ధతను నొక్కిచెబుతాయి. కొత్త బడ్జెట్ తయారీలో ఈ విధంగా అందే విస్తృత సమాచారం ఎంతో కీలక పాత్ర పోషిస్తుంది. దేశ ప్రగతి, శ్రేయస్సు దిశగా దూరదృష్టితో కూడిన మన లక్ష్య సాధన కృషిలో ఎంతగానో తోడ్పడుతుంది.

స్కూల్ బస్సు ప్రమాదంపై స్పందించిన మంత్రి నారా లోకేశ్..

నెల్లూరు, జులై 2 :నెల్లూరు జిల్లా కావలి సమీపంలో జరిగిన స్కూల్ బస్సు ప్రమాదంపై మంత్రి నారా లోకేశ్ స్పందించారు. "స్కూల్ బస్సును లారీ ఢీకొన్న ఘటన నన్ను తీవ్ర ఆందోళనకు గురిచేసింది. ప్రమాదంలో క్లీనర్ చనిపోవడం బాధాకరం. ఈ ప్రమాదంలో గాయపడిన చిన్నారులకు తక్షణమే మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించాం. స్కూల్ యాజమాన్యాలు బస్సుల ఫిట్నెస్ విషయంలో అప్రమత్తతతో వ్యవహరించాలి" అని తెలిపారు.

జాతీయ రహదారిపై రైతులు ఆందోళన.. న్యాయం చేయాలంటూ ఆగ్రహం..

అమరావతి, జులై 2 : ఎన్టీఆర్ జిల్లా పెనుగంచిప్రోలు మండల పరిధిలోని తోటచర్ల వద్ద రైతులు ఆందోళన నిర్వహించారు. జాతీయ రహదారిపై ఎడ్లబండ్లు అడ్డుగా ఉంచి రైతుల నిరసన తెలిపారు. మండల పరిధిలోని వెంకటాపురం, కొల్లికూల్ల గ్రామాలకు చెందిన 50మంది రైతులు తమకు న్యాయం చేయాలంటూ ఆందోళన నిర్వహించారు. సుమారు గంటకు పైగా రైతుల రోడ్డుపై బైఠాయించడంతో జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది.

వెంటనే స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రైతులకు నచ్చజెప్పి ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కంచికచర్లకు చెందిన మిర్చి వ్యాపారి తమ వద్ద పంటను కొనుగోలు చేసి డబ్బులు చెల్లించకుండా వేధిస్తున్నాడని, దీనిపై పలుమార్లు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసినా తమకు న్యాయం జరగట్లేదంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సుమారు రూ.కోటి మేర డబ్బులు రైతులకు వ్యాపారి వద్ద నుండి రావాలని తక్షణం సంబంధిత శాఖ అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

మిస్సైయిన అమ్మాయిని 48 గంటలలో పట్టుకున్నాం - పవన్ కల్యాణ్

కాకినాడ, జులై 2 :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆడపిల్లల భద్రతపై ప్రత్యేక దృష్టి సారిస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. కాకినాడ కలెక్టరేట్‌లో అధికారులతో సమీక్ష అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, "ఐటీవల భీమవరంకి చెందిన తేజశ్విని కిడ్నాప్‌నకు గురైందని ఓ మహిళ నాకు ఫిర్యాదు చేసింది. దీనిపై విచారణ చేయాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేశాం. పోలీసులు అద్భుతంగా పనిచేసి జమ్మూకశ్మీర్‌లో ఆ అమ్మాయి ఆచూకీ గుర్తించారు. 9 నెలల క్రితం మిస్సయిన అమ్మాయి కేసును 48 గంటల్లో ఛేదించారు. అక్కడి పోలీసుల సాయంతో వారిని విజయవాడ తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. . పోలీసులు 48 గంటలలో వాళ్ళను అద్భుతముగా పట్టుకున్నారు.. జమ్మూ కాశ్మీర్ లో ఆ అమ్మాయిని గుర్తించారు.. ఇటువంటి బాధలు ఐదేళ్లు పడ్డారు.. గతంలో ఇదే పోలీసు.. ఇదే ప్రభుత్వం.. గత ప్రభుత్వం లో 30 వేలు అమ్మాయిలు మిస్ అయ్యారు.. ఇంత మంది అమ్మాయిలు మిస్ అయితే మనం ఎందుకు ప్రత్యేక సెల్ పెట్టకూడదని క్యాబినెట్ లో ప్రస్తావిస్తామన్నారు. పోలీసులకి నిధులు కొరత ఉంది.. 9 నెలల క్రితం మాయమైన అమ్మాయి జాడ తెలుసుకున్న పోలీస్ వ్యవస్థకి ధన్యవాదాలు తెలిపారు అని డిప్యూటీ సీఎం. అయితే, ఒక అమ్మాయి మిస్ అయ్యి 24 గంటలు అయితే మరచిపో అంటారు.. నేను ప్రగల్భాలు పలకను.. ఫలితాలు చూపిస్తాను అని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చెప్పారు. ఇవన్నీ ఎందుకు చెబుతున్నాననంటే ప్రభుత్వం తలచుకుంటే ఏం చేయగలదు అని నిరూపించడానికే. గత అయిదేళ్లలో ఎంత మంది ఆడపిల్లలు అదృశ్యమైనా అప్పటి ప్రభుత్వంలో కదలిక రాలేదు. ప్రస్తుత పాలనలో జరిగిన మార్పును ప్రజలు గమనించాలి. తల్లిదండ్రులు కూడా పిల్లల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలి. ఆడపిల్లల అదృశ్యంపైన పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసేలా చూస్తా. పోలీసుల సంఖ్యాబలం పెరగాల్సిన అవసరం ఉంది.

గత ప్రభుత్వం అడ్డగోలుగా నిధులు తీసుకుని పంచాయతీలకి ఇవ్వలేదని.. నిధుల కొరత ఉంది అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. సైన్స్ అండ్ టెక్నాలజీలో సిబ్బంది కొరత ఉందన్నారు. కోరింగ ఫారెస్ట్ లో అరుదైన ఫిషింగ్ క్యాట్ గణన చేయాలి.. దేశంలో అన్ని రాష్ట్రాలకి ఏపీ తలమానికంగా ఉండాలి.. మడ అడవులను రక్షించుకోవాలి.. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో ఏపీ ముందు ఉండాలి.. పంచాయతీలకు ఇన్ని సంవత్సరాలు నిధులు రాలేదు అని ఆయన పేర్కొన్నారు. ఉమ్మడి గోదావరి జిల్లాలో ఈ ఐదేళ్ల లో ఏడాదికి రూ. 1000 కోట్లు పంచాయతీలకు రావాల్సి ఉంటుంది.. పిఠాపురంలో 40 పంచాయతీలలో నిధులు లేవు.. హాప్ ఐ ల్యాండ్ లో మడ అడవులను కాపాడుకుంటూ.. ఏకో టూరిజంతో ముందుకు వెళ్లాల్సి ఉంటుంది అని పవన్ తెలిపారు.

త్వరలో ఉప్పాడ తీరాన్ని పరిశీలిస్తా..

ఉప్పాడ తీరం కోతకు గురవుతున్న నేపథ్యంలో దాన్ని ఎలా రక్షించుకోవాలనే అంశంపై క్షేత్రస్థాయి పర్యటన చేస్తా. ఈ పర్యటన పూర్తయ్యేలా సహకరించాలని అక్కడి యువతను కోరుతున్నా. తీరం కోత గురించి నిపుణుల బృందం అధ్యయనం చేస్తుంది. ఎక్కువ మంది తెలుగు వాళ్లు విదేశాల్లో ప్రస్తుతం సీఈవోలుగా ఉన్నారు. మనదేశానికి, రాష్ట్రానికి సంబంధించిన యువత ప్రతిభను ఇక్కడే వినియోగించుకునేలా అవకాశాలు కల్పించాలి. శాస్త్రీయ పరిశోధనలను ప్రోత్సహించేలా చర్యలు చేపట్టాలి" అని పవన్ కల్యాణ్ అన్నారు.

ప్రభుత్వమంటే అల్లా ఉద్దీన్ అద్భుత ద్వీపము కాదు.. గత ప్రభుత్వం నిబంధనలు తుంగలో తొక్కేశారు.. ఏ నిధులు దేనికి కేటాయించాలో వాటికి గత ప్రభుత్వం కేటాయించలేదు.. ఈ ఐదేళ్లలో 20 లక్షలు ఉద్యోగాలు కల్పించాలనేది మా లక్ష్యం.. అగ్రికల్చర్ టూరిజం మరింత ముందుకు వెళ్ళాలి.. పోలీసులు, హోంగార్డులు సమస్య నా దృష్టిలో ఉంది అని పవన్ కల్యాణ్ వెల్లడించారు.

పీపుల్స్ మార్చ్‌కు నేటితో ఏడాది పూర్తి

– కేక్ కట్ చేసి సంబరాలునిర్వహించిన కాంగ్రెస్ శ్రేణులు

ఖమ్మం, జులై 2 : (నేటినిజం ప్రతినిధి): సకలజన తెలంగాణ, సబ్బండ వర్గాల తెలంగాణ,సకల జనహితం కోసం సామాజిక తెలంగాణ కోసం మల్లు భట్టి విక్రమార్క మొదలు పెట్టి విజయవంతగా పూర్తి చేసిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర కు నేటితో ఏడాది ముగిసింది. అందులో భాగంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో కాంగ్రెస్ శ్రేణులు మంగళవారం కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున సంబరాలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా టిపిసిసి ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు పాల్గొని కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంచి పెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ... ఆదిలాబాద్ అడవుల నుంచి..

కొండలు, కోనలు దాటుతూ ఆదివాసీ, గిరిజన తండా వాసులను పలకరిస్తూ, నిరుపేదలను, ఆర్తులను, అన్నార్తులకు ఇందిరమ్మ రాజ్య భరోసా కల్పిస్తూ సాగిన భట్టి విక్రమార్క పాదయాత్ర నేటితో ఏడాది ముగిసిందని గుర్తు చేశారు. చేయిచేయి కలుపుతూ.. మదిమదిని తాకుతూ. .ప్రజాస్వామిక తెలంగాణలో పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సరికొత్త చరిత్రను లిఖించిందని అన్నారు. 1360s లోమీటర్లు సాగిన పాదయాత్ర లో...మొత్తం 36శాసన సభ నియోజకవర్గాల్లో 26స్థానాలు, 7 లోక్ సభ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ జయకేతనం ఎగురవేసిందని తెలిపారు. కాంగ్రెస్ భావజాలం.. సిద్ధాంతాల కోసం పని చేసే భట్టి విక్రమార్క సృష్టించిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ప్రభంజన జయకేతనమే నేటి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు పిసిసి సభ్యులు జిల్లా ఓబిసి సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా సేవాదళ్, మైనారిటీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, బొడ్డు బొందయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, కార్పొరేటర్లు మలీదు వేంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, పల్లెబోయిన చంద్రం, నగర ఓబిసి, మైనారిటీ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ భేగ్, జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి నూర్యనారాయణ, జిల్లా ఐఎన్టియుసి నాయకులు ఎండీ వై.పాషా, నగర ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు ఫజల్, సంపటం నరసింహారావు, బిక్షపతి రాథోడ్, మహమూద్, ముజాహిదీన్, నూకారపు వేంకటేశ్వర్లు, గడ్డం వెంకటయ్య, రజిభాయ్, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జెర్రిపోతుల అంజని కుమార్, బెజ్జం గంగాధర్, భూక్యా సురేష్ నాయక్, మందపల్లి నాగమణి, ప్రతిభారెడ్డి, కొత్తపల్లి పుష్ప, బండి నాగేశ్వరరావు, బచ్చలకూర నాగరాజు, యడవల్లి నాగరాజు, జిలాని, జయప్రకాష్, నీలవేణి, భద్రకాళి, సుజాత, జ్యోతి, చింతల ఉపేందర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

స్కూల్ బస్సు -లారీ ఢీ -ఒకరి మృతి.

అమరావతి, జులై 2 : శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో స్కూల్ బస్సును లారీ ఢీకొట్టింది. ప్రమాదంలో క్లీనర్ మృతి చెందగా.. 15 మంది చిన్నారులకు గాయాలయ్యాయి. ఈ ఘటన కావలి వద్ద చోటుచేసుకుంది. గాయపడిన వారిని సమీప ఆసుపత్రులకు తరలించారు. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆసుపత్రికి వెళ్లి విద్యార్థులు, వారి తల్లిదండ్రులను పరామర్శించారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని చెప్పారు. ప్రమాదం జరిగిన తీరును ఆయన అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు. కావలిలో జరిగిన స్కూల్ బస్సు ప్రమాద ఘటన తీవ్ర ఆందోళనకు గురి చేసిందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. "పాఠశాల బస్సును లారీ ఢీకొని క్లీనర్ చనిపోవడం బాధాకరం. గాయపడిన చిన్నారులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించా. పాఠశాల యాజమాన్యాలు బస్సులు సరిగా నిర్వహించాలి.ల

తాటిపూడి రిజర్వాయర్ నుంచి నీటిని విడుదల చేసిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విజయనగరం , జులై 2 : తాటిపూడి రిజర్వాయర్ నుంచి రాష్ట్ర ఎంఎస్ఎంఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సాగునీటిని విడుదల చేశారు. మూడు మండలాల్లోని 15,365 ఎకరాలకు 11 కాలువల ద్వారా నీరు విడుదల చేశారు.

ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ రిజర్వాయర్ ను అన్నివిధాలా అభివృద్ధి చేసి, శివారు భూములకు కూడా సాగునీరందించేందుకు కృషి చేస్తానని, ఈ ప్రాంతాన్ని పర్యాటకం

కాకినాడ కలెక్టరేట్‌లో పవన్ కల్యాణ్ సమీక్ష

కాకినాడ, జులై 2 : ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం , జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ రెండో రోజు మంగళవారం కాకినాడ జిల్లాలో పర్యటిస్తున్నారు. ఉదయం కలెక్టరేట్‌లో పంచాయతీరాజ్, అటవీశాఖ, కాలుష్య నియంత్రణ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్‌లో అధికారులతో సమావేశమయ్యారు. జిల్లాలోని ప్రధాన సమస్యలపై చర్చించారు. పంచాయతీరాజ్, గ్రామీణ నీటి పారుదలశాఖల పరిధిలోని పలు సమస్యలను పవన్ అడిగి తెలుసుకున్నారు.

ఈ సమావేశంలో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, జిల్లా పరిషత్ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, ఎమ్మెల్యేలు నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ, వనమాడి కొండబాబు, పంతం నానాజీ, వరుపుల సత్యప్రభ తదితరులు పాల్గొన్నారు

కాగా, అనంతరం సాయంత్రం గొల్లప్రోలులో నివాసానికి బయలుదేరి వెళతారు. పవన్ డిప్యూటీ సీఎంగా ప్రమాణం చేసిన తర్వాత వరుస సమీక్షలు నిర్వహిస్తూ ఆయా శాఖల తాజా పరిస్థితిని అధ్యాయనం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇవాళ కూడా పీఆర్, అటవీ, కాలుష్య నియంత్రణ శాఖల ఉన్నతాధికారులతో పలు అంశాలపై పవన్ చర్చించనున్నారు.

లోయర్ సీలేరుతో పాటు ఏడు మండలాలని తెలంగాణలో కలుపాలి

-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరిన హరీష్ రావు

హైదరాబాద్ జూలై 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్):: దేశానికి ఆదర్శంగా తెలంగాణ గ్రామాలను మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ తీర్చిదిద్దారని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు తెలిపారు. తెలంగాణ భవన్ నుంచి హరీష్ రావు మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడతో సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడి ఏడు మండలాలతో పాటు లోయర్ సీలేరు తెలంగాణ తీసుకవచ్చేలా ప్రయత్నం చేయాలని హరీష్ రావు డిమాండ్ చేశారు. ఎన్‌డిఎ ప్రభుత్వం చంద్రబాబుపై ఆధారపడి ఉందని, చంద్రబాబుపై ఒత్తిడి తీసుకొచ్చి ఏడు మండలాలను తెలంగాణలో కలిపాలని రేవంత్ రెడ్డిని కోరారు. కెసిఆర్ ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులు ఇచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం లేదని మండిపడ్డారు. స్థానిక సంస్థలకు ఎన్నికలు పెట్టే ఆలోచన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి లేదని చురకలంటించారు. సర్పంచ్, జిల్లా పరిషత్ సభ్యుల కాలం ముగిసినా కూడా ఎన్నికలు ఎందుకు నిర్వహించడంలేదని ప్రశ్నించారు. పంచాయతీల్లో 87 ట్రాక్టర్లు ఉంటే ఇప్పుడు 12,769 ట్రాక్టర్లు ఉన్నాయని హరీష్ రావు తెలియజేశారు. కెసిఆర్ ప్రభుత్వంలో పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి నిధులకు గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసి రూ.20 వేల కోట్లు ఖర్చు చేశామని వెల్లడించారు. ఏడు నెలల కాంగ్రెస్ పాలనలో గ్రామాలకు ఏడు పైసలు ఇవ్వలేదని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో సంసద్ ఆదర్శ యోజన అవార్డులు తెలంగాణకు వచ్చాయని చెప్పారు. రైతు ప్రభాకర్ ఆత్మహత్య చేసుకున్నారని, వీడియో చూస్తే కన్నీళ్లు ఆగడం లేదని, కాంగ్రెస్సే రైతు ఆత్మహత్యకు కారణమని ఆయన ఆరోపణలు చేశారు.

ఎనిమిదో షెడ్యూలులోని అన్ని భాషల్లో ఈ మూడు చట్టాలు అందుబాటులో ఉంటాయి

న్యూఢిల్లీ, జులై 2 :ఈ రోజు నుండి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చిన మూడు కొత్త క్రిమినల్ చట్టాలు శిక్షార్హమైనవి కాకుండా న్యాయ మరియు బాధితుల కేంద్రీకృతమైనవిగా కేంద్ర హోం మంత్రి, సహకార శాఖ మంత్రి శ్రీ అమిత్ షా అభివర్ణించారు. కొత్త చట్టాలు శిక్షల కంటే న్యాయానికి ప్రాధాన్యతనిస్తాయని, జాప్యం చేయకుండా సత్వర విచారణ, సత్వర న్యాయం జరిగేలా చూస్తాయని, బాధితుల హక్కులను పరిరక్షిస్తాయని చెప్పారు. కొత్త క్రిమినల్ చట్టాలపై అనేక అపోహలు వ్యాపిస్తున్నాయని, ఈ చట్టాల గురించి ప్రజల మనస్సుల్లో గందరగోళం సృష్టించడమే లక్ష్యమని శ్రీ అమిత్ షా అన్నారు. కొత్త చట్టంలోని ప్రతి అంశాన్ని నాలుగేళ్లుగా వివిధ భాగస్వాములతో వివరంగా చర్చించామని, స్వతంత్ర భారతదేశంలో ఏ చట్టం గురించి ఇంత వివరంగా చర్చించలేదని ఆయన అన్నారు.

స్వాతంత్ర్యం సిద్ధించి 77 ఏళ్లు గడిచిన తర్వాత భారత నేర న్యాయ వ్యవస్థ పూర్తిగా స్వదేశీగా మారుతున్నదని, ఈ మూడు కొత్త చట్టాలను దేశంలోని ప్రతి పోలీస్ స్టేషన్‌లో నేటి నుంచి అమలు చేస్తున్నామని హోంమంత్రి తెలిపారు . ఈ చట్టాలు శిక్ష స్థానంలో న్యాయం, సత్వర విచారణ, జాప్యానికి బదులు సత్వర న్యాయంతో భర్తీ చేశాయని శ్రీ అమిత్ షా అన్నారు. అలాగే, మునుపటి చట్టాలు పోలీసుల హక్కులను మాత్రమే పరిరక్షించాయి, అయితే ఈ కొత్త చట్టాలు ఇప్పుడు బాధితులు మరియు ఫిర్యాదుదారుల హక్కులను పరిరక్షించే నిబంధనలను కలిగి ఉన్నాయి.

మూడు కొత్త చట్టాలు మన దేశంలోని పూర్తి నేర న్యాయ వ్యవస్థలో భారతీయ స్ఫూర్తిని ప్రతిబింబిస్తున్నాయని శ్రీ అమిత్ షా అన్నారు. ఈ చట్టాల్లో దేశ ప్రజలకు ప్రయోజనకరంగా ఉండే అనేక నిబంధనలు ఉన్నాయని ఆయన అన్నారు. ఈ చట్టాల్లో బ్రిటిష్ కాలం నుంచి కొనసాగుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న అనేక వివాదాస్పద అంశాలను తొలగించి, నేటికీ ప్రాముఖ్యత ఉన్న కొత్త సెక్షన్లను చేర్చారని తెలిపారు.

భారత రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ఈ చట్టాల్లో సెక్షన్లు, చాప్టర్ల ప్రాధాన్యతను నిర్ణయించినట్లు కేంద్ర హోం మంత్రి తెలిపారు. మహిళలు, చిన్నారులపై నేరాలకు తొలి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. 35 సెక్షన్లు, 13 నిబంధనలతో మహిళలు, చిన్నారులపై నేరాలపై కొత్త అధ్యాయాన్ని జోడించడం ద్వారా కొత్త చట్టాలను మరింత సున్నితంగా మార్చామని తెలిపారు. అదేవిధంగా మూకదాడుల నేరానికి గతంలో ఉన్న చట్టాల్లో ఎలాంటి నిబంధనలు లేవని, అయితే ఈ కొత్త చట్టాల్లో తొలిసారిగా మూకదాడులను నిర్వచించామని, దీనికి కఠిన శిక్షలు విధించామని చెప్పారు. కొత్త చట్టాల్లో బ్రిటిష్ వారు చేసిన రాజద్రోహ చట్టాన్ని రద్దు చేశామని శ్రీ షా చెప్పారు. దేశవ్యతిరేక కార్యకలాపాలకు కొత్త సెక్షన్ ను చేర్చారని, దీని ప్రకారం భారతదేశ ఐక్యత, సమగ్రతకు భంగం కలిగించే వారిని కఠినంగా శిక్షించే అవకాశం ఉందని ఆయన అన్నారు.

మూడు కొత్త చట్టాలు పూర్తిస్థాయిలో అమల్లోకి వచ్చిన తర్వాత అత్యంత ఆధునిక న్యాయవ్యవస్థను సృష్టిస్తాయని అమిత్ షా అన్నారు. మూడు కొత్త చట్టాల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని అవలంబించడమే కాకుండా వచ్చే 50 ఏళ్లలో వచ్చే అన్ని సాంకేతిక పరిజ్ఞానాలను ఇందులో పొందుపరిచే విధంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా 99.9 శాతం పోలీస్ స్టేషన్లను కంప్యూటరీకరించామని, ఈ-రికార్డుల తయారీ ప్రక్రియను 2019లోనే ప్రారంభించామని చెప్పారు. కొత్త చట్టాల్లో జీరో ఎఫ్ఐఆర్, ఈ-ఎఫ్ఐఆర్, చార్జిషీట్ అన్నీ డిజిటల్గా ఉంటాయని చెప్పారు. కొత్త చట్టాలు కూడా అన్ని ప్రక్రియలను పూర్తి చేయడానికి కాలపరిమితిని నిర్ణయించాయని, పూర్తి స్థాయిలో అమలు చేసిన తరువాత, తేదీ నుండి ఉపశమనం లభిస్తుందని శ్రీ షా అన్నారు. ఏ కేసులోనైనా ఎఫ్ఐఆర్ నమోదు చేస్తే సుప్రీంకోర్టు వరకు మూడేళ్లలో న్యాయం జరుగుతుందన్నారు.

కొత్త చట్టాలు ఏడేళ్లు లేదా అంతకంటే ఎక్కువ శిక్ష పడే నేరాల్లో ఫోరెన్సిక్ పరీక్షను తప్పనిసరి చేస్తాయని, తద్వారా సత్వర న్యాయం అందుతుందని, శిక్షల రేటును 90 శాతానికి తీసుకురావడానికి దోహదపడుతుందని కేంద్ర హోం మంత్రి అన్నారు. ఫోరెన్సిక్ సందర్శనను తప్పనిసరి చేయడానికి మేము దూరదృష్టితో పనిచేశామని, 2020లోనే నేషనల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబొరేటరీని ఏర్పాటు చేశామని శ్రీ షా చెప్పారు. ఇందుకోసం సుశిక్షితులైన మానవ వనరులు అవసరమవుతాయని, మూడేళ్ల తర్వాత దేశంలో ఏటా 40,000 మందికిపైగా శిక్షణ పొందిన మానవ వనరులు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. 9 రాష్ట్రాల్లో ఫోరెన్సిక్ సైన్స్ యూనివర్సిటీ క్యాంపస్ లను ప్రారంభించాలని, 6 సెంట్రల్ ఫోరెన్సిక్ ల్యాబొరేటరీలను కూడా ఏర్పాటు చేయాలని ఇటీవల కేంద్ర కేబినెట్ నిర్ణయించిందని తెలిపారు.

భారతీయ సాక్ష్య అధినియం 2023 సాక్ష్యాధారాల రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని కూడా ఉపయోగించుకుందని శ్రీ అమిత్ షా అన్నారు. ఎలక్ట్రానిక్ సాక్ష్యాల విశ్వసనీయతను పెంచడానికి అనేక నిబంధనలు చేసినట్లు ఆయన చెప్పారు. ఇప్పుడు సర్వర్ లాగ్‌లు, లొకేషన్ ఎవిడెన్స్ మరియు వాయిస్ మెసేజ్‌లు సాక్ష్యంగా అన్వయించబడ్డాయి. ఈ మూడు చట్టాలు రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో పేర్కొన్న అన్ని భాషల్లో అందుబాటులో ఉంటాయని, కోర్టు విచారణలు కూడా ఆయా భాషల్లోనే జరుగుతాయని శ్రీ షా చెప్పారు.

ఈ చట్టాలను అమలు చేయడానికి కేంద్ర హోం మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, ప్రతి రాష్ట్ర హోం శాఖ, న్యాయ మంత్రిత్వ శాఖ చాలా ప్రయత్నాలు చేశాయని కేంద్ర హోం, సహకార మంత్రి తెలిపారు. నేటి కాలానికి అనుగుణంగా కొత్త చట్టాల్లో సెక్షన్లను చేర్చారని, దేశ ప్రజలు ఇబ్బందులు పడుతున్న ఇలాంటి అనేక సెక్షన్లను కూడా తొలగించారని ఆయన అన్నారు. కొత్త చట్టాలపై, సుమారు 22.5 లక్షల మంది పోలీసుల శిక్షణ కోసం 12000 మంది మాస్టర్ ట్రైనర్లను సిద్ధం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, అయితే 23 వేల మందికి పైగా మాస్టర్ ట్రైనర్లకు అనేక సంస్థలకు అధికారం ఇవ్వడం ద్వారా శిక్షణ ఇచ్చామని శ్రీ షా చెప్పారు. న్యాయవ్యవస్థలో 21 వేల మంది సబార్డినేట్ జ్యుడీషియరీలకు శిక్షణ ఇచ్చామని, 20 వేల మంది పబ్లిక్ ప్రాసిక్యూటర్లకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. ఈ చట్టాలపై లోక్ సభలో మొత్తం 9 గంటల 29 నిమిషాల చర్చ జరిగిందని, ఇందులో 34 మంది సభ్యులు పాల్గొన్నారని, రాజ్యసభలో 6 గంటల 17 నిమిషాల చర్చ జరిగిందని, ఇందులో 40 మంది సభ్యులు పాల్గొన్నారని శ్రీ షా తెలిపారు. ఎంపీలను బయటకు పంపిన తర్వాతే ఈ చట్టాలు వచ్చాయని కూడా అబద్ధపు ప్రచారం జరుగుతోందన్నారు. బహిష్కరణకు గురైన సభ్యులు సభకు వచ్చి చర్చలో పాల్గొని తమ అభిప్రాయాలను తెలిపే అవకాశం ఉందని, కానీ ఒక్కరు కూడా అలా చేయలేదని ఆయన అన్నారు.

2020లో ఎంపీలందరికీ, ముఖ్యమంత్రులకు, సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులకు లేఖలు రాశానని అమిత్ షా తెలిపారు. ఈ మేరకు దేశంలోని ఐపీఎస్ అధికారులు, జిల్లా మేజిస్ట్రేట్ల నుంచి కేంద్ర హోంశాఖ కార్యదర్శి సలహాలు కోరారని తెలిపారు. తాను స్వయంగా ఈ చట్టాలను 158 సార్లు సమీక్షించానని చెప్పారు. ఆ తర్వాత ఈ చట్టాలను కేంద్ర హోంశాఖ కమిటీకి పంపగా అక్కడ రెండు, మూడు నెలల పాటు విస్తృతంగా చర్చించి అన్ని పార్టీల ఎంపీలు పాల్గొని తమ సూచనలు ఇచ్చారు. కొన్ని రాజకీయ సూచనలు మినహా, ప్రతి సూచనను చేర్చి మొత్తం 93 మార్పులతో ఈ బిల్లును తిరిగి మంత్రివర్గం ఆమోదించిందని, ఆ తర్వాత పార్లమెంటులో ఉంచామని శ్రీ షా చెప్పారు. ఇంత పెద్ద సంస్కరణకు రాజకీయ రంగు పూయడం సరికాదని, రాజ్యాంగ స్ఫూర్తి ప్రకారం దేశంలోని 140 కోట్ల మంది పౌరులకు సకాలంలో న్యాయం, ఆత్మగౌరవాన్ని అందించే ప్రక్రియ ఈ చట్టం అని ఆయన అన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఏ చట్టంపైనా ఇంత సుదీర్ఘంగా చర్చించలేదని చెప్పారు. అన్ని రాజకీయ పార్టీలు రాజకీయాలకు అతీతంగా ఈ చట్టాలకు మద్దతివ్వాలని, ప్రజల ప్రయోజనాల దృష్ట్యా వారి సూచనలపై చర్చించాలని హోంమంత్రి విజ్ఞప్తి చేశారు.

విలేకరుల సమావేశంలో 15 రోజుల పోలీసు రిమాండ్ పై విలేకరులు అడిగిన ప్రశ్నకు కేంద్ర హోం మంత్రి సమాధానమిస్తూ, కొత్త చటాల్లో రిమాండ్ సమయం పెరిగిందని కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, అయితే కొత్త చట్టాల ప్రకారం రిమాండ్ సమయం కూడా మునుపటిలానే 15 రోజులేనని అన్నారు. రిమాండ్ గడువు పొడిగించారనే అపోహ ప్రచారంలో ఉంది. ఈ చట్టాల్లో 60 రోజుల్లోగా మొత్తం 15 రోజుల పాటు రిమాండ్‌కు వెళ్లే అవకాశం ఉందని ఆయన స్పష్టం చేశారు. 15 రోజుల రిమాండ్ పరిమితిని పెంచలేదని, దీనిపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. కొత్త చట్టం కింద మొదటి కేసు ఢిల్లీలోని వీధి వ్యాపారిపై నమోదు చేయలేదని, గ్వాలియర్ పోలీస్ స్టేషన్లో నమోదైన దొంగతనం కేసులో నమోదైందని మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఢిల్లీలో విక్రేతపై నమోదైన కేసు పాత నిబంధన ప్రకారం జరిగిందని, రివ్యూ క్లాజును ఉపయోగించి పోలీసులు తిరస్కరించారని ఆయన అన్నారు. ఈ చట్టాలను దేశంలోని ప్రతి ప్రాంతీయ భాషలోనూ అందుబాటులోకి తెస్తామని, ఇంకా ఎవరికైనా అనుమానం ఉంటే తనను కలిసి తమ నిరసనను తెలియజేయవచ్చని అమిత్ షా తెలిపారు. చట్టాలను బహిష్కరించే బదులు కలిసి మాట్లాడే మార్గాన్ని అవలంబించాలని ఆయన అన్నారు.

ఉక్కు అవశేషాలతో నిర్మించిన రహదారిపై అంతర్జాతీయ సమావేశం

న్యూఢిల్లీ, జులై 2 :ఉక్కు అవశేషాలతో రహదారి నిర్మాణంపై నిర్వహించిన మొదటి అంతర్జతీయ సమావేశాన్ని ఐ ఆర్- సిఆర్ ఆర్ ఐ , పిహెచ్ డి సిసిఐ కలిసి ఉమ్మడిగా న్యూఢిల్లీలో నిర్వహించాయి. ఈ సందర్భంగా రహదారుల నిర్మాణంలో ఉక్కు అవశేషాల వినియోగం ఎలా చేయాలనేదానిపూ మార్గదర్శకాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ సారస్వత్ సుస్థిర అభివృద్ధి ప్రాధాన్యతను వివరించారు. ఉక్కు అవశేషాల్లాంటి పారిశ్రామిక వ్యర్థాలనుమౌలిక సదుపాయాల ఏర్పాటులో సమర్థవంతంగా ఉపయోగించడంపైనా ఆయన మాట్లాడారు. ఉక్కు అవశేషాలను ఉపయోగించి రహదారులను నిర్మించడం, నిర్వహించడంలో మార్గదర్శకాలను ఉపయోగించడం వల్ల అనేక లాభాలు వస్తాయని డాక్టర్ సారస్వత్ తెలిపారు. రోడ్డ నిర్మాణ వ్యయం తగ్గుతుందని, పర్యావరణ నష్టాలు తగ్గుతాయని, ఆయా రహదారుల సామర్థ్యం పెరుగుతుందని ఆయనవివరించారు. వర్థాలనుంచి సంపద సృష్టించాలనే ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ దార్శనికత సఫలం కావడానికి సిఎస్ ఐ ఆర్- సిఆర్ ఆర్ ఐ ఉక్కు అవశేష రహదారి సాంకేతికత దోహదం చేస్తుందని ఆయన అన్నారు. సిఆర్ ఆర్ ఐ డైరెక్టర్ డాక్టర్ మనోరంజన్ పరీదాను, ఉక్కు అవశేష రహదారి సాంకేతికత సృష్టికర్తయిన ప్రధాన శాస్త్రవేత్త శ్రీ నతీష్ పాండేను ఆయన అభినందించారు. ఈ వినూత్నమైన సాంకేతికత దేశవ్యాప్తంగా వినియోగిచండంలోను, అభివృద్ధిలోను వారు చేసిన విశిష్ట కృషిని ప్రశంసించారు.

కేంద్ర ఉక్కు శాఖ కార్యదర్శి శ్రీ నాగేంద్ర నాథ్ సిన్హా మాట్లాడుతూ తమకు లభ్యమైన ఉత్తమ వనర్తువలన్నిటినీ ఉపయోగించుకోవడంద్వారా ఉక్కు పరిశ్రమలు మనుగడ సాగిస్తున్నాయని అన్నారు. ఈ స్ఫూర్తితోనే సిఎస్ ఐ ఆర్ - కేంద్ర రహదారుల పరిశోధనా సంస్థకు ప్రధానమైన ఆర్ అండ్ అడి ప్రాజెక్ట్ ను అప్పగించడం జరిగిందని రహదారుల నిర్మాణంలో ప్రత్యామ్నాయంగా భారీగా ఉక్కు అవశేషాలను ఉపయోగించడం జరుగుతోందని అన్నారు. ఉక్కు అవశేషాలను వినియోగించుకునే విషయంలో సిఆర్ ఆర్ ఐ తయారు చేసిన మార్గదర్శకాలకారణంగా వివిధ రకాల ఉక్కు అవశేషాలను సమర్థవంతంగా, భద్రంగా ఉపయోగించుకోవడం జరుగుతుందని అన్నారు. అలాగే ఆయా ఉక్కు అవశేషాల నిర్వహణ, పర్యావరణపరమైన సమస్యలు రాకుండా భద్రపరచడం తెలుస్తుందని అన్నారు. నిర్మాణాలకు, నిర్వహణ వనులకుగాను దేశంలో ప్రతి సంవత్సరం 1.8 బిలియన్ సహజ ముడి పదార్థాలు అవసరమని ఆయన అన్నారు. ఈ నేపథ్యంలో ఉక్కుతయారీ తర్వాత మిగిలిపోయిన అవశేషాలను రహదారుల్లో ఉపయోగించడంవల్ల నహజ ముడి పదార్థాలను కాపాడినట్టవుతుందని పర్యావరణ సంరక్షణ జరుగుతుందని అన్నారు.

డిఎస్ ఐఆర్ కార్యదర్శి డాక్టర్ ఎన్. కలైసెల్వి మాట్లాడుతూ ముంబాయినుంచి గోవావరకు ఉక్కు అవశేషాలతో రహదారి వేయడం జరిగిందని అన్నారు. వ్యర్థాలనుంచి సంపద సృష్టించాలనే స్వర్యక్రమం సిఎస్ ఐ ఆర్‌కు మంచి పేరు తెచ్చిందని, ప్రజాదరణ పొందిందని అన్నారు. సిఎస్ ఐ ఆర్ కు నీతి ఆయోగ్ నుంచి, శ్రీ సారస్వత్ నుంచి క్రమంతప్పకుండా లభిస్తున్న మద్దతును ఆమె ప్రశంసించారు. ఉక్కు అవశేషాల రహదారి సాంకేతికత అనేది కేంద్ర ఉక్కు మంత్రిత్వశాఖకు ఉపయోగకరంగా మారిందని అంతే కాదు రహదారుల మంత్రిత్వశాఖ ప్రగతికి దోహదం చేస్తోందని అన్నారు. ప్రభుత్వంలోని మడుఉ ముఖ్యమైన మంత్రిత్వశాఖలకు ఉమ్మడి అంశంగా మారిందని అన్నారు. ఉక్కుఅవశేషాల రహదారి సాంకేతికత అనేది అంతర్జాతీయంగా పేరు సంపాదించుకుంటోందని, ఈ మధ్యనే అమెరికా ప్రభుత్వం దీని గురించి మన దేశానికి లేఖ రాసినట్టు ఆమె వివరించారు.

సిఎస్ ఐ ఆర్- సిఆర్ ఆర్ ఐ డైరెక్టర్ డాక్టర్ మనోరంజన్ పరీదా మాట్లాడుతూ దేశంలో రహదారుల నెట్ వర్ ప్రగతిలో వివిధ రకాల సాంకేతిక కార్యక్రమాలు ఉపయోగపడ్డాయని వాటిని అభివృద్ధి చేయడంలో సిఆర్ ఆర్ ఐ కృషి ఎంతో వుందని వివరించారు.

ఈ కార్యక్రమంలో ప్రసిద్ధి చెందిన ఉక్కు తయారీ సంస్థల ప్రతినిధులు పాల్గొని రహదారుల నిర్మాణంలో ఉక్కు అవశేషాల ప్రాధాన్యతను వివరించారు. అది దేశంలో సుస్థిరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి దోహదం చేస్తుందని అన్నారు.

అర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా డైరెక్టర్ శ్రీ రంజన్ ధార్ మాట్లాడుతూ తమ సంస్థ హజీరా సూరత్ దగ్గర భారతదేశ మొట్ట మొదటి ఉక్కు అవశేషాల రహదారిని నిర్మించిందని అన్నారు. ఈ రోడ్డు దేశ విదేశాల ప్రశంసలు పొందిందని ఇండియాకు బుక్ ఆఫ్ రికార్డ్స్‌ను, ఆసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోను తమ కృషిని నమోదు చేశారని ఆయన అన్నారు. వ్యర్థాలనుంచి సంపద సృష్టించడానికి ఇది ముక్యమైన ఉదాహరణగా నిలుస్తుందని, స్వచ్ఛ భారత కార్యక్రమానికి దోహదం చేస్తుందని, గ్రీన్ హౌస్ వాయువులను, కార్బన్ ఉద్గారాలను తగ్గిస్తుందని వివరించారు.

పదవీ బాధ్యతల స్వీకరించిన లెఫ్టినెంట్ జనరల్ శ్రీ ఎన్.ఎస్. రాజా సుబ్రమణి, పివిఎస్ఎమ్, ఎవిఎస్ఎమ్, ఎన్ఎమ్, వివిఎమ్

న్యూఢిల్లీ, జులై 2 :సైనిక దళం యొక్క ఉప ప్రధానాధికారి గా లెఫ్టినెంట్ జనరల్ శ్రీ ఎన్.ఎస్. రాజా సుబ్రమణి పదవీ బాధ్యతల ను ఈ రోజు న అంటే 2024 జులై 1వ తేదీ న చేపట్టారు. ఆయన లఖ్ నవూ లో ఉన్న సెంట్రల్ కమాండ్ కు జనరల్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ గా పదవీ బాధ్యతల ను నిర్వర్తించారు.

శ్రీ రాజా సుబ్రమణి ని గఢ్‌వాల్ రైఫిల్స్ లో 1985 వ సంవత్సరం డిసెంబరు లోకి చేర్చుకోవడమైంది. ఆయన ప్రతిష్టాత్మకమైనటువంటి నేషనల్ డిఫెన్స్ అకాడమి మరియు ఇండియన్ మిలిటరీ అకాడమి లలో పట్టభద్రుడు అయ్యారు. ఆయన యునైటెడ్ కింగ్ డమ్ లోని బ్రేక్ నెల్ లో గల జాయింట్ సర్వీసెస్ కమాండ్ కాలేజ్ లోను మరియు న్యూ ఢిల్లీ లోని నేషనల్ డిఫెన్స్ కాలేజి లోను పూర్వ విద్యార్థి. శ్రీ రాజా సుబ్రమణి లండన్ లోని కింగ్స్ కాలేజి నుండి మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ డిగ్రీ ని మరియు మద్రాసు విశ్వవిద్యాలయం నుండి రక్షణ అధ్యయనాల లో ఎం. ఫిల్. ను సంపాదించారు. శ్రీ రాజా సుబ్రమణి 37 సంవత్సరాల కు పైబడి సాగిన తన ప్రముఖ వృత్తి లో విస్తృత సంఘర్షణ జరిగే స్థలాలలో మరియు విభిన్న తరహా భూభాగాలలో విధులను నిర్వహించారు. అనేక కమాండులు, స్టాఫ్ కార్యాలయాల లో సేవల ను అందించడం తో పాటు ఆదేశాలు ఇవ్వవలసిన నియామకాల ను కూడా నిర్వర్తించారు. దేశ పశ్చిమ సరిహద్దు ప్రాంతాల లో, దేశ ఉత్తర సరిహద్దు ప్రాంతాల లో జరిగే కార్యకలాపాల పట్ల మంచి ఎరుక, ఇంకా లోతైన అవగాహన లు శ్రీ రాజా సుబ్రమణి కి ఉన్నాయి.

దేశ ప్రజల కు ఆయన అందించిన విశిష్ట సేవ కు గాను పరమ విశిష్ట సేవ పతకం, అతి విశిష్ట సేవ పతకం, సేన పతకం మరియు విశిష్ట సేవ పతకం లతో శ్రీ రాజా సుబ్రమణి ని సమ్మానించడమైంది.

బెల్లంపల్లి గడ్చిరోలి జాతీయ రహదారి పనులను వెంటనే ప్రారంభించాలి.. ఎమ్మెల్యే పాల్వాయి

హైదరాబాద్, జులై 2 :బెల్లంపల్లి గడ్చిరోలి జాతీయ రహదారి పనులను వెంటనే ప్రారంభించాలని కేంద్ర మంత్రిని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు కోరారు.

మంగళవారం న్యూ డిల్లీలో జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని వారి అధికారిక నివాసంలో సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు, జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనివాస్ కలిసి వినతిపత్రం ఇచ్చారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

ఛత్తీస్‌గఢ్‌లో మొక్కజొన్న, సోయాబీన్ పంటలను ప్రోత్సహించేందుకు కేంద్రం పూర్తి సహకారం అందిస్తుంది - శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్

న్యూఢిల్లీ, జులై 2 :దేశంలో వ్యవసాయ రంగం త్వరితగతిన పురోగతి సాధించాలనే లక్ష్యంతో, కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమం, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ శివరాజ్ సింగ్ చౌహాన్ రాష్ట్రాల వారీగా చర్చలను ప్రారంభించారు. ఇందులో భాగంగా కేంద్ర మంత్రి నేడు న్యూఢిల్లీలోని కృషి భవన్‌లో ఛత్తీస్‌గఢ్ వ్యవసాయ మంత్రి శ్రీ రాంవిచార్ నేతంతో సహా ఉన్నత స్థాయి ప్రతినిధి బృందంతో సమావేశమయ్యారు. ఛత్తీస్‌గఢ్‌లో పప్పుధాన్యాలు, నూనెగింజలు, ఉద్యానవన తదితరాలను ప్రోత్సహించడంతో పాటు వ్యవసాయం, రైతు సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో, రైతులు, వ్యవసాయ రంగ ప్రయోజనాలు చాలా ముఖ్యమైనవి, దీని కోసం, కేంద్ర ప్రభుత్వం ఛత్తీస్‌గఢ్‌కు సాధ్యమైన అన్నివిధాలా సహాయాన్ని అందిస్తూనే ఉంటుందని కేంద్ర మంత్రి శ్రీ చౌహాన్ తెలిపారు.

వివిధ రైతు సంక్షేమ పథకాలైన, ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన, రాష్ట్రీయ కృషి వికాస్ యోజన, పప్పుధాన్యాలు, నూనెగింజలు, హార్టికల్చర్, నమో డ్రోన్ దీదీ, ఆయిల్ పామ్ మిషన్ సహా వ్యవసాయ మంత్రిత్వ శాఖ పథకాలు, కార్యక్రమాల గురించి కేంద్ర మంత్రి శ్రీ చౌహాన్, ఛత్తీస్‌గఢ్ వ్యవసాయ మంత్రి శ్రీ నేతమ్‌తో చర్చించారు. ఛత్తీస్‌గఢ్ రైతులకు కేంద్ర స్థాయిలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకావని, ఇందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేస్తాయని కేంద్ర మంత్రి చౌహాన్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఛత్తీస్‌గఢ్ అభివృద్ధికి వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ తన స్థాయిలో పూర్తి సహకారం అందిస్తుందని చౌహాన్ హామీ ఇచ్చారు.

పప్పుధాన్యాలు, నూనెగింజలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని ఆయన ప్రస్తావించారు. ఛత్తీస్‌గఢ్ లో మొక్కజొన్న, సోయాబీన్‌ను ప్రోత్సహించడానికి పుష్కలమైన అవకాశాలున్నాయని మంత్రి తెలిపారు.

పోలీస్ ఆఫీసర్ పట్ల దురుసుగా ప్రవర్తించిన మంత్రి రామ్‌ప్రసాద్ రెడ్డి భార్య

- ప్రభుత్వం జీతమే ఇస్తుందని కానీ వైసిపి వాళ్లు జీతం ఇస్తున్నారా? అంటూ ఆగ్రహం

-ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం..మంత్రిని వివరణ ఇవ్వాలని ఆదేశం

అమరావతి జూలై 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన మంత్రి రామ్‌ప్రసాద్ రెడ్డి భార్య హరితారెడ్డి సిఐతో దురుసుగా ప్రవర్తించారు. తనకు ఎస్కార్ట్‌గా రావ

బీఆర్ఎస్ పదేళ్ళలో అరాచక పాలన- ప్రభుత్వ విప్ అడ్లూరి

కరీంనగర్, జులై 2 :పదేళ్ళ బీఆర్ఎస్ పాలనలో అరాచకపు పాలన సాగిందని ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆరోపించారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కనీసం మంత్రులకు సైతం అపాయింట్ మెంట్ ఇవ్వకుండా పాలన సాగించారని నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో సామాన్య ప్రజలకు సైతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందుబాటులో ఉంటూ వారి సమస్యలు వింటూ పరిష్కరిస్తున్నారని పేర్కొన్నారు. కేటీఆర్ దేవుడు నోరు ఇచ్చాడు కదా అని ఇష్టానుసారంగా మాట్లాడితే కుదరదు.. ఊరుకోమన్నారు.

తాము ఎవ్వరినీ పార్టీలు మారమని ప్రోత్సహించలేదు, వారే వచ్చి స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారన్నారు. జగిత్యాలలో జరిగిన బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన కాంగ్రెస్ పార్టీ పైన కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు ఇచ్చిన హామీల్లో ఎన్నింటిని అమలు చేశారో కేటీఆర్ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనబట్ల దినేష్, నాయకులు వేముల రాజేష్, చిలుముల లక్ష్మణ్, సింహారాజు ప్రసాద్ జక్కు రవి, మురళి, అసెట్టి శ్రీనివాస్, జె సుముక్, వొజ్జల లక్ష్మణ్, అప్పం తిరుపతి, గాజు సాగర్, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

బాల కార్మికుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు..

-వివరాలు తెలిస్తే సమాచారం ఇవ్వండి..

-రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్

కరీంనగర్, జులై 2 :బాల కార్మికుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, బాల కార్మికుల వివరాలు తెలిస్తే వెంటనే సమాచారం

ఇవ్వాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ పేర్కొన్నారు. జూలై 1 నుండి 31 వరకు నిర్వహిస్తున్న ఆపరేషన్ ముస్కాన్- ఎక్స్ నిర్వహణపై రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అధ్యక్షతన మంగళవారం పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల ఆపరేషన్ ముస్కాన్- ఎక్స్ టీమ్ పోలీస్ అధికారులు, సిబ్బంది, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్ మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్ మెంట్, చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్ మెంట్, హెల్త్ డిపార్ట్ మెంట్, వివిధ డిపార్ట్ మెంట్ల అధికారులతో సీపీ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ గతంలో నమోదైన కేసుల డేటా ఆధారంగా పిల్లలు బాల కార్మికులుగా పనిచేస్తున్న హాట్ స్పాట్స్‌పై నిఘా ఉంచాలన్నారు. గతంలో రెస్క్యూ చేసిన పిల్లల పరిస్థితిని అడిగి తెలుసుకోవాలన్నారు. స్కూల్ డ్రాప్ అవుట్ పిల్లలను గుర్తించి వారిని మళ్లీ స్కూల్లో చేర్పించాలన్నారు. ఆరోగ్య పరిస్థితి బాగాలేని పిల్లలను గుర్తించి వారిని సంబంధిత హాస్పిటల్లో చేర్పించి పరీక్షలు నిర్వహించి, చికిత్స అందేలా చూడాలన్నారు. ప్రతి దుకాణం వద్ద "నో చైల్డ్ లేబర్ ఆర్ ఎంప్లాయిడ్ హియర్'' బోర్డ్స్ ఏర్పాటు చేయించాలన్నారు. బాల్య వివాహాలు చేయడం నేరమని, బాల్య వివాహాలపై అవగాహన కల్పించాలన్నారు. 18 ఏళ్లలోపు బాలకార్మికులుగా పని చేస్తున్న పిల్లలు గొర్రెల, పశువుల కాపరులుగా, కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హోటళ్లలో, ఇటుక బట్టీల్లో, పౌల్ట్రీ ఫామ్‌లలో పనిచేసినా, పిల్లలు రోడ్డుపై భిక్షాటన చేస్తున్నా, మరే ఇతర ప్రదేశాలలో తప్పిపోయినా, వదిలివెయబడిన పిల్లలు బాలకార్మికులుగా పని చేస్తున్నా వారిని గుర్తించి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారికి అప్పగించడం, లేదా స్టేట్ హోమ్‌కు పంపించడం చేయాలన్నారు.

వివిధ కారణాల వల్ల వారి కుటుంబాల నుండి విడిపోయిన, తప్పిపోయిన, గుర్తించబడని పిల్లలను గుర్తించడానికి 'దర్పణ్' అనే ఫేషియల్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌ను ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా భిక్షాటన, వెట్టి చాకిరీ చేయించినా వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆపరేషన్ ముస్కాన్- ఎక్స్‌లో భాగంగా బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రత్యేకంగా ప్రతి డివిజన్ పరిధిలో ఒక ఎస్ఐ, నలుగురు సిబ్బందిని నియమించామని తెలిపారు. వీరితో పాటు వివిధ డిపార్ట్ మెంట్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించాలని సూచించారు.

వివిధ డిపార్ట్ మెంట్ అధికారులందరూ కలిసి సమిష్టిగా ఆపరేషన్ ముస్కాన్- ఎక్స్ నిర్వహించి బాల కార్మికులు లేకుండా కట్టుదిట్టంగా విధులు నిర్వహించాలని సూచించారు. పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల్లో ఎవరైనా బాలకార్మికులను పనిలో పెట్టుకున్నా, లేక వారితో బలవంతంగా పని చేయించినా, తప్పిపోయిన, వదిలివేయబడిన, హింసకు బెదిరింపులకు గురవుతున్న వీధి బాలలను చూసినప్పుడు 1098 లేదా డయల్ 100, స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని సీపీ తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ డిసిపి అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, సిసిఎస్ ఏసీపీ వెంకటస్వామి, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ పెద్దపల్లి చైర్మన్ శ్రీధర్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మంచిర్యాల చైర్మన్ వహీద్, మంచిర్యాల డీడబ్ల్యూఓ చిన్నయ్య, మంచిర్యాల డీఎంహెచ్ఓ వినీత, పెద్దపల్లి డిప్యూటి డీఎంహెచ్ఓ కృపాబాయి, ఇతర శాఖల అధికారులు, ఆపరేషన్ ముస్కాన్ టీం పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా గణాంక దర్శిని-2023 పుస్తకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి, జులై 2(నేటినిజం ప్రతినిధి): సోమవారం కలెక్టరేట్ సమావేశమందిరంలో జిల్లా గణాంక దర్శిని-2023 " పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆవిష్కరించారు .

ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ 2024లో, సుస్థిర అభివృద్ధి సూచీలను సాధించే క్రమంలో దేశం ఆర్థిక స్వావలంబన సాధించడానికి ప్రభుత్వాలు అనుసరిస్తున్న వివిధ ఆర్థిక పరమైన,విధాన పరమైన నిర్ణయాలకు,సంక్షేమ పథకాల అమలుకు ప్రస్తుత గణాంకాల అవసరాలు వాటి సేకరణ , విశ్లేషణ , ఆవిష్కరణలను ప్రతిబింబించే అంకితమైన ఇతివృత్తంతో ఈ వేదుక ప్రత్యేక ప్రాముఖ్యతను సంతరించుకున్నదని జిల్లా కలెక్టర్ జిల్లా గణాంక దర్శిని-2023" పుస్తకంలో జనాభా, వాతావరణం, ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమం విద్య, రవాణా, కమ్యూనికేషన్, బ్యాంకింగ్, ప్రజా ఆర్థిక వ్యవస్థ, సామాజిక భద్రత మొదలగు అంశాల సంపుటి విద్యావేత్తలకు, పరిశోధకులకు, అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, ప్రతి ఒక్కరికీ ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు అధనపు కలెక్టర్ శ్రీమతి మాధురి , జిల్లా రెవెన్యూ అధికారి శ్రీమతి పద్మజ రాణి , ముఖ్య ప్రణాళిక అధికారి బాల శౌరి , సహాయ సంచలకుల కోట్య నాయక్ ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

తెలంగాణ ప్రజల కరువులకు కన్నీళ్లకు శాశ్వత పరిష్కారం కాళేశ్వరం ప్రాజెక్టు

-బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్ జూలై 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: తెలంగాణ ప్రజల కరువులకు కన్నీళ్లకు శాశ్వత పరిష్కారం కాళేశ్వరం ప్రాజెక్టు అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. మంగళవారం ఆయన ట్విట్టర్ లో ట్వీట్ చేశారు. తెలంగాణ తెల్లై పోతే సంకలు గుద్దుకుందామని చూసిన వంకరబుద్ధిగాళ్లకు ఈర్ష్య అసూయ పుట్టించి, కన్నుకుట్టించిన మా వరప్రదాయిని కాళేశ్వరం అని ప్రశంసించారు. తలాపున గోదారి గలగల పారుతున్న తనువంతా ఎడారై ఎండిన శాపానికి వివోచనం కాళేశ్వరం, సముద్ర మట్టానికి ఎత్తున ఉన్న మా చేను చెలకలు నదీ జలాలతో తడవాలంటే ఎత్తిపోతలే శరణ్యమని, దగాపడ్డ నేల దశాబ్దాలుగా జరిపిన గోదారి జలాల సాధన పోరాటాలకు సమాధానం కాళేశ్వరం అని కెటిఆర్ తెలియజేశారు.శిథిల శివాలయంగా పాడుబడిపోయిన శ్రీరామ్ సాగర్ కు పునరుజ్జీవమిచ్చిన పుణ్య వరం కాళేశ్వరం, నీళ్లు రాక..ఒట్టిపోయిన నిజాంసాగర్ కు నిండుకుండలా మార్చే అండ దండ కాళేశ్వరం, మండుటెండల్లో చెరువులను మత్తళ్లు దూకించిన మహాత్యం కాళేశ్వరం, మా తపనకు..ఆలోచనకు ..అన్వేషణకు జలదౌత్యానికి? నిదర్శనం కాళేశ్వరం అని కొనియాడారు. కాళేశ్వరం అంటే ఒక్క బరాజ్ కాదని తెలియని కాంగెస్ వారి అజ్ఞానం, ఎక్కడో ఒక లోపం తలెత్తడం సహజం సరిదిద్దుకోగలమని, రాజకీయ కుళ్ళు కుతంత్రాలను దిష్టి చూపులను తట్టుకోగలమని, మీ ఏడుపే మా ఎదుగుదల అని కెటిఆర్ తెలిపారు.

పేద విద్యార్థిని చదువుకు వెస్సో ఆర్థిక సహాయం

కాకినాడ జూలై 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్);కాకినాడ జగన్నాయకపూర్ లోని ఒక అద్దె ఇంటిలో నివసిస్తున్న సొంతేనం సరోజిని(43) (వితంతువు) స్వర్ణకారుడైన ఆమె భర్త అమర్ నాథ్ హృద్రోగంతో 2019 లో శివైక్యం చెందారు. వారికి ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె ఇంజనీరింగ్ మూడో సంవత్సరం చదువుతుండగా, చిన్న కుమార్తె కుసుమాంజని శ్రీ వికాస్ జూనియర్ కాలేజీలో ఇంటర్ (అఇఐ) రెండవ సంవత్సరం చదువుతుంది. సరోజిని జీవనాధారం కొరకు ఇంటి వద్దనే టైలరింగ్ చేసుకుంటూ, వచ్చే కొద్దిపాటి ఆదాయంతో కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఆమె రెండవ కూతురు కుసుమాంజని ఇంటర్ కాలేజ్ ఫీజు రూ. 25,500/- కట్టడం భారంగా పరిణమించడంతో, ఆర్థిక సహాయం కోసం వెస్సోని ఆశ్రయించారు. వెస్సో గౌరవ దాతల సహకారంతో కుసుమాంజని ఇంటర్ ఫీజు నిమిత్తము సరోజిని గార్కి రూ.25,600/- అందచేసింది. ఈ సందర్భంగా వెస్సో ట్రస్ట్ అధ్యక్షులు బంగారు తాతారావు మాట్లాడుతూ కుసుమాంజని చదువు కొనసాగించడానికి సహాయపడిన గౌరవ దాతలందరకూ హృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు.

తన ప్రసంగం నుంచి తొలగించిన అంశాలను పునరుద్ధరించండి

-స్పీకర్ ఓం బిర్లాకు రాహుల్ గాంధీ లేఖ

న్యూఢిల్లీ జూలై 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్) : ప్రతిపక్ష నాయకుడిగా తాను లోక్ సభలో చేసిన ప్రసంగం నుంచి తొలగించిన అంశాలను పునరుద్ధరించాలంటూ కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు మంగళవారం లేఖ రాశారు. స్పీకర్ ఏరికోరి కొన్ని అంశాలను కావాలనే తొలగించారని కూడా రాహుల్ గాంధీ ఆరోపించారు.“ నేను మీ దృష్టికి అనురాగ్ ఠాకుర్ ప్రసంగం విషయాన్ని కూడా తీసుకు రావాలనుకుంటున్నాను. ఆయన ప్రసంగం అంతా ఆరోపణలతో కూడుకున్నవి. ఆశ్చర్యకర విషయం ఏమిటంటే ఒకే ఒక పదాన్ని తొలగించినట్లు ఆయన చెప్పారు. కానీ ఏరికోరి అనేక అంశాలు తొలగించారు" అని రాహుల్ గాంధీ తన లేఖలో పేర్కొన్నారు.స్పీకర్ చర్య లోక్ సభ నియమాలకు వ్యతిరేకంగా ఉందని కూడా రాయ్ బరేలి ఎంపీ అయిన రాహుల్ గాంధీ విమర్శించారు. “ రూల్ 380 కింద మీరు తొలగించిన అంశాలు రావు, ఇక సభలోని ప్రతి సభ్యుడికి తన వాదనను వినిపించే హక్కు రాజ్యాంగం లోని ఆర్టికల్ 105(1) కల్పించింది. ప్రజల అంశాలను సభలో లేవనెత్తే హక్కు ప్రతి సభ్యుడికి ఉంది'' అని రాహుల్ గాంధీ తెలిపారు. ఇంకా "స్పీకర్ చర్య పార్లమెంటరీ ప్రజాస్వామ్యం విలువలకు వ్యతిరేకంగా ఉన్నాయి. అందుకనే నా ప్రసంగం నుంచి తొలగించిన అంశాలను పునరుద్ధరించాలి" అన్నారు. రాహుల్ గాంధీ తన ప్రసంగంలో నీట్ పరీక్ష అక్రమాలు, బిజెపి, మోడీ,ఆర్ఎస్ఎస్, హిందూ మతం, అగ్నివీర్ వంటి పలు అంశాలపై ప్రసంగించారు. 'జై సంవిధాన్' అంటూ చర్చను ప్రారంభించిన రాహుల్ గాంధీ దాదాపు ఒక గంట 40 నిమిషాల పాటు ప్రసంగించారు. ఆయన ప్రసంగిస్తున్నంత సేపు కేంద్ర మంత్రులు, ఎంపీలు పదేపదే అభ్యంతరాలు వ్యక్తం చేశారు.

కుటుంబ పింఛను ఫిర్యాదుల పరిష్కారం కోసం పింఛను, పింఛనుదారుల సంక్షేమ శాఖ(డీఓపీపీడబ్ల్యూ) చేపట్టనున్న ప్రత్యేక క్యాంపెయిన్ కార్యక్రమాన్ని ప్రారంభించిన కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ, జులై 2 :కేంద్ర సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పింఛన్ల మంత్రిత్వ శాఖ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పింఛను, పింఛనుదారుల సంక్షేమ శాఖ(డీఓపీపీడబ్ల్యూ) చేపట్టనున్న కుటుంబ పింఛన్ల ఫిర్యాదుల పరిష్కారానికి సంబంధించి ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని కేంద్ర మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ప్రారంభించారు.

దేశ నిర్మాణంలో పింఛనుదారులను సమాన భాగస్వాములు, పింఛను పంపిణీకి సులభతరం చేయడం దాతృత్వం కాదని, సీనియర్ సిటిజన్లు కీలక పాత్ర పోషిస్తారని, సానుకూల పాత్ర పోషిస్తారని కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ సహాయ మంత్రి (స్వతంత్ర హోదా), భూ విజ్ఞాన సహాయ మంత్రి (స్వతంత్ర హోదా), పీఎంవో, అణుశక్తి శాఖ సహాయ మంత్రి.. అంతరిక్ష శాఖ సహాయ మంత్రి. .సిబ్బంది, ప్రజా ఫిర్యాదులు, పింఛన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. వారు కూడగట్టిన విజ్ఞానం, జ్ఞానంతో జీవితంలో ఉచ్చస్థాయిలో ఉన్నారని.. వారి అనుభవం, నిపుణత విలువ జోడిస్తుందని అన్నారు. దీనిని దేశాభివృద్ధికి ఉపయోగించుకోవచ్చు కాబట్టి వారి సేవలను గౌరవించడం మన కర్తవ్యం అని ఆయన అన్నారు.

గత పదేళ్లలో ప్రధాని నరేంద్ర మోదీ చాలా సున్నితంగా ఆ శాఖ తీసుకున్న నిర్ణయాలకు మద్దతుగా నిలిచారని డాక్టర్ జితేంద్ర సింగ్ గుర్తు చేశారు.

60 ఏళ్లు పైబడిన పౌరులు గణనీయమైన సంఖ్యలో ఉన్నారని, వారిని విస్మరించలేమన్న ఆయన.. పింఛను సామాజిక-ఆర్థిక ప్రభావాన్ని సృష్టిస్తుందని, తద్వారా వారు గౌరవంగా జీవించడానికి సాధికారత లభిస్తుందని తెలిపారు.

ఈ శాఖ తీసుకున్న చర్యలను ప్రధానంగా ప్రస్తావించిన డాక్టర్ జితేంద్ర సింగ్? గతంలో విడాకులు తీసుకున్న కూతుళ్లు చట్టబద్ధంగా విడాకులు పొందే వరకు కుటుంబ పింఛనుకు దూరంగా ఉండేవారని, ఈ నిబంధనను సవరించామన్నారు. గల్లంతైన ఉద్యోగుల కోసం సంబంధిత కుటుంబం ఏడేళ్లు ఎదురుచూడాల్సి వచ్చించన్నారు. . ఇలాంటి అనేక అడ్డంకులను తొలగించామని తెలిపారు.సీపీఈఎన్‌జీఆర్ఏఎంఎస్ పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న కుటుంబ పింఛను కేసులను సకాలంలో పరిష్కరించేందుకు నెల రోజుల పాటు నిర్వహించే ఈ ప్రత్యేక కార్యక్రమం జూలై 1 నుంచి 2024 జూలై 31 వరకు కొనసాగనుంది. 46 శాఖలు/మంత్రిత్వ శాఖలకు చెందిన 1891 కుటుంబ పింఛను సంబంధిత ఫిర్యాదులను క్యాంపెయిన్ కోసం ఎంపికచేశారు. ఈ క్యాంపెయిన్ ప్రభావాన్ని వివరిస్తూ సీపీఈఎన్‌జీఆర్ఏఎంఎస్ పోర్టల్‌లో ఏటా సవోదవుతున్న 90,000 ఫిర్యాదుల్లో 25 శాతం కుటుంబ ఫించను ఫిర్యాదులేనని తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారంలో మానవీయ కోణాన్ని కూడా డాక్టర్ సింగ్ ప్రస్తావించారు. ''ఫిర్యాదును పరిష్కరించిన తరువాత అభిప్రాయాన్ని సేకరించేందుకు ఒక మానవసహిత డెస్క్ ఉంది" అని అన్నారు.

ఇండియా పోస్ట్, పేమెంట్స్ బ్యాంక్ ఫర్ డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ క్యాంపెయిన్ సహకారంతో డీఓపీపీడబ్ల్యూ ద్వారా ప్రభుత్వ సేవలను ఇంటివద్దే అందించడం ప్రాధాన్యత అని డాక్టర్ జితేంద్ర సింగ్ నొక్కి చెప్పారు. రాబోయే రోజుల్లో భవిష్య పోర్టల్‌ను ఈ-హెచ్ఆర్ఎంఎస్(సంబంధిత నిబంధనల సవరణతో సహా)తో అనుసంధానం చేయనున్నట్లు మంత్రి తెలిపారు.కుటుంబ పింఛన్ల ఫిర్యాదుల పరిష్కారంలో సంతానం లేని వితంతువులు, అవివాహితులు, విడాకులు తీసుకున్న కుమార్తెలు భారీ ఉపశమనం పొందడం మహిళా సాధికారత దిశగా సానుకూల ముందడుగు అని డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు.

పలువురు లబ్ధిదారులు తమ అనుభవాలను పంచుకుంటూ మంత్రికి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. పింఛనుదారుల నుంచి సూచనలు తీసుకున్న మంత్రి వీలైనంత త్వరగా వాటిని చేర్చుకుంటామని హామీ ఇచ్చారు.

డీఓపీపీడబ్ల్యూ, డీఏఆర్‌పీజీ కార్యదర్శి శ్రీ వి.శ్రీనివాస్..మాజీ సైనికోద్యోగుల సంక్షేమ శాఖ కార్యదర్శి డాక్టర్ నితిన్ చంద్ర, సీజీఏ ఎస్.ఎస్.దూబే, బీఎస్ఎఫ్ డీజీ డాక్టర్ నితిన్ అగర్వాల్, జాయింట్ సెక్రటరీ (పింఛన్లు) శ్రీ ధృబజ్యోతి సేన్ గుప్తా, ఎస్‌బీఐ చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్ శ్రీ ప్రవీణ్ రాఘవేంద్ర ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు.

అంకితభావం, నాణ్యమైన పని ద్వారా గ్రామీణ జీవితాల్లో సానుకూల మార్పును తీసుకురావాల్సిన అవసరాన్నినొక్కి చెప్పిన శ్రీ వివేక్ భరద్వాజ్

న్యూఢిల్లీ, జులై 2 : రాష్ట్రీయ గ్రామ్ స్వరాజ్ అభియాన్ (ఆర్జీఎస్ఏ) కింద రాష్ట్ర నోడల్ అధికారులు (ఎస్ఎన్ఓలు), రాష్ట్ర ప్రోగ్రామ్ మేనేజర్లకు (ఎస్పీఎం) ఐదు రోజుల రిఫ్రెషర్ శిక్షణ కార్యక్రమాన్ని పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ వివేక్ భరద్వాజ్ నేడు న్యూఢిల్లీలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ (ఐఐపీఏ)లో ప్రారంభించారు.

కార్యదర్శి, శ్రీ వివేక్ భరద్వాజ్ తన తన ప్రసంగంలో, అంకితభావం నాణ్యమైన పని ద్వారా గ్రామీణ జీవితాల్లో సానుకూల మార్పును తీసుకురావడమే కాకుండా ఇతర పంచాయతీలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని శ్రీ వివేక్ భరద్వాజ్ తెలిపారు. స్వామిత్వ పథకాన్ని అమలు చేయడం, ఆస్తిపన్ను వసూలు ప్రక్రియను ఓన్ సోర్స్ రెవెన్యూ (ఓఎస్ఆర్)తో అనుసంధానం చేయడం ద్వారా పంచాయతీల ఆదాయాన్ని పెంచేందుకు మార్గం సుగమం చేయవచ్చన్నారు. ఇతర పంచాయితీలకు స్ఫూర్తినిచ్చేలా తమ అభ్యసన, అనుభవాలను పంచుకోవాలని శ్రీ భరద్వాజ్ పాల్గొనేవారికి సూచించారు.

ప్రారంభ సమావేశంలో ఐఐపీఏ డైరెక్టర్ జనరల్, శ్రీ ఎస్ ఎన్ త్రిపాఠి, ఎంపోపీఆర్ అదనపు కార్యదర్శి డా. చంద్రశేఖర్ కుమార్, ఎంపోపీఆర్ జాయింట్ సెక్రటరీ శ్రీ వికాస్ ఆనంద్, ఐఐపీఏ ప్రొఫెసర్ డాక్టర్ వీఎన్ అలోక్ పాల్గొన్నారు. జూలై 1 నుంచి 5 వరకు ఐదు రోజుల పాటు జరిగే ఈ రెసిడెన్షియల్ రిఫ్రెషర్ ట్రైనింగ్ కార్యక్రమంలో 27 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన 50 మందికి పైగా రాష్ట్ర నోడల్ అధికారులు(ఎస్ఎన్ఓలు), రాష్ట్ర ప్రోగ్రామ్ మేనేజర్లు (ఎస్పీఎంలు) పాల్గొన్నారు. శ్రీ ఎస్.ఎన్. త్రిపాఠి సమావే శాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ, సామర్థ్య పెంపు, శిక్షణ (సిబిటి) దిశలో పంచా యితీ రాజ్ మంత్రిత్వ శాఖ చేపట్టిన వినూత్న కార్యక్రమాలను ప్రశంసిం చారు. స్థానీకరణ భావన ద్వారా సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను (ఎల్ఎస్‌డీజీ) గ్రామాల్లో సమ్మిళిత, సమగ్ర, సుస్థిర అభివృద్ధి పనులను ప్రపంచ లక్ష్యాలకు అనుగుణంగా తీర్చిదిద్దడంలో ఎంపోపీఆర్ దార్శనిక ప్రయత్నాలను ప్రశంసించారు. పంచాయితీరాజ్ మంత్రిత్వ శాఖ పంచాయితీలలో చేపడుతున్న నిరంతర ప్రయత్నాలు జాతీయంగా, అంతర్జాతీయంగా గుర్తింపును పొందడానికి దోహదపడ్డాయని శ్రీ త్రిపాఠి నొక్కి చెప్పారు. ఐఐఎం అహ్మదాబాద్ లో పంచా యితీ ప్రతినిధులకు శిక్షణ ఇచ్చేందుకు పంచాయితీ రాజ్ మంత్రిత్వ శాఖ చొరవ వినూత్నంగా, మార్గదర్శకంగా ఉందని ఆయన ప్రశంసించారు.

పంచాయితీరాజ్ మంత్రిత్వ శాఖ చేపడుతున్న ఈ రిఫ్రెషర్ కోర్సులు నిరంతర సంవాదం, ప్రచార సాధనంగా ఉపయోగపడతాయని, కోర్సుల ప్రాముఖ్యతను డా. చంద్ర శేఖర్ కుమార్ నొక్కి చెప్పారు. పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్ మెంట్ సిస్టం (పీఎఫ్ ఎంఎస్) ద్వారా సర్వీస్ డెలివరీ, పంచాయతీ డేవలప్‌మెంట్ ప్లాన్స్ (పీడీపీ) నాణ్యత, డిజిటల్ గవర్నెన్స్ ద్వారా ఆర్థిక నిర్వహణ సానుకూల ప్రభావాలను ఆయన ప్రస్తావించారు.

ట్రైనింగ్ లో పాల్గొనేవారి సామర్థ్యం, నైపుణ్యాభివృద్ధి, నాయకత్వ సామర్థ్యం, పనితీరును పెంపొందించడానికి ఉద్దేశించిన ఈ రిఫ్రెషర్ శిక్షణ ప్రాముఖ్యతను శ్రీ వికాస్ ఆనంద్ వివరించారు. ప్ర ధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ కలలు కంటున్న సాధికార, అభివృద్ధి చెందిన, స్వావలంబన గ్రామీణ భారతావని దార్శనిక తను సాధించేందుకు సమన్వయ కృషి, నిరంతర సహకార అవసరాన్ని ఆయన ప్రధానంగా ప్రస్తావించారు.

నాయకత్వ నైపుణ్యాలు, సంఘటిత శ్రమ, సంఘర్షణ నిర్వహణ, భావప్రసార నైపుణ్యం, మీడియా సంబంధాలు, కమ్యూనిటీ ఎంగేజ్మెంట్, సంక్షోభ సందేశాలు , ఈ-గ్రామ స్వరాజ్, పీఎఫ్ఎంఎస్, టీఎంపీ, ఓఎస్ఆర్ వంటి వివిధ కార్యక్రమాలపై ప్రాక్టికల్ ట్రైనింగ్ ఇచ్చారు. వార్షిక కార్యాచరణ ప్రణాళికల తయారీ, ఆర్జీఎస్ఏ కింద పురోగతిని నివేదించడం, ఆడిట్ ఆన్‌లైన్, మేరీ పంచాయత్, పంచాయత్ నిర్ణయ్ వంటి పోర్టల్స్ వినియోగంపై శిక్షణ ఇస్తున్నారు.

ఐదు రోజుల రిఫ్రెషర్ ట్రైనింగ్ కార్యక్రమంలో పాల్గొన్నవారికి, పాలనా నైపుణ్యాలను మెరుగుపరచడాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. వారిలో నాయకత్వ సామర్థ్యాలను పెంపు, మెరుగవ్వాల్సిన ప్రాంతాల గుర్తింపు, అభివృద్ధి, సమస్యల గుర్తింపు విధానాలను నేర్పారు. ట్రైనింగ్ పూర్తయిన తరువాత, పాల్గొనేవారు ఈ క్రింది వాటిని ఆశించనున్నారు: (తి) తమ బృందాలను అధిక పనితీరు, సమర్థత (తితి) స్థానిక పాలనలో సమకాలీన నాయకత్వ భావనలపై సంపూర్ణ అవగాహన (3) గొప్ప ప్రభుత్వేదో ర్యగుల మాదిరిగానే వారి స్వంత నాయకత్వ లక్షణాలను గుర్తించడం (4) వారి పంచాయితీలలో దృఢమైన, చురుకైన పరిపాలనను ప్రోత్సహించడానికి వనరులను వ్యూహాత్మకంగా సమీకరించడం (ల) మరింత సమర్థవంతంగా పనిచేయడానికి వారి నైపుణ్యాలను పెంపొందించడం.పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ, గ్రామీణ ముఖచిత్రాన్ని మార్చడానికి వివిధ కార్యక్రమాలను చేపట్టింది. వీటిలో పిఆర్ఐల ద్వారా సుస్థిరాభివృద్ధి లక్ష్యాల (ఎల్ఎస్‌డీజి) స్థానికీకరణ, సాక్ష్యం ఆధారిత పంచాయతీ అభివృద్ధి ప్రణాళికల(పిడిపి) తయారీ, ప్రాదేశిక ప్రణాళిక, పంచాయతీ అభివృద్ధి సూచిక (పిడిఐ) సంస్థాగతీకరణ ఉన్నాయి. ఈ కార్యక్రమాలకు ఇ-గ్రామ్ స్వరాజ్, పీఎఫ్ఎంఎస్, ఆడిట్ ఆన్‌లైన్, శిక్షణ నిర్వహణ పోర్టల్ మరియు మరెన్నో అనువర్తనాలు మద్దతునిస్తున్నాయి.

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ (ఐఐపీఏ) సహకారంతో ఈ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయడానికి నైపుణ్యాన్ని పెంపొందించడం, శిక్షణ ఇవ్వడం ఈ శిక్షణా కార్యక్రమం లక్ష్యం. న్యూఢిల్లీలోని ఐఐపీఏ ద్వారా దశలవారీగా ఎస్ఎన్‌వోలు, ఎస్పీఎంలు, డీపీఎంలను లక్ష్యంగా చేసుకుని 2024-25లో పన్నెండు రెసిడెన్షియల్ శిక్షణా కార్యశాలను నిర్వహించనున్నారు. ఐఐపీఏ తన విస్తృతమైన అనుభవం, న

కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కలిసిన బీజేపీ ఆదిలాబాద్ నేతలు

మంచిర్యాల ,జులై 2 : : ఢిల్లీలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డిని మంచిర్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు ఎర్రబెల్లి రఘునాథ్, పెద్దపల్లి మాజీ ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత మర్యాద పూర్వకంగా కలిశారు.

మంచిర్యాల జిల్లాలో ఉన్న సింగరేణి కార్మికుల సంక్షేమం, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలపై చర్చించారు. వీరితో పాటు మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, బీజేపీ సీనియర్ నాయకులు మోట పలుకుల తిరుపతి, పట్టి వెంకట కృష్ణ ఉన్నారు.

ప్రపంచవ్యాప్త విస్తరణలో భాగంగా టైడీ కొనుగోలును ప్రకటించిన ఫెనోమ్

హైదరాబాద్, జూలై 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: ఉద్యోగులకు హైర్ నుండి రిటైర్ వరకు అసాధారణమైన ప్రీ-బోర్డింగ్ మరియు ఆన్‌బోర్డింగ్ అనుభవాలను అందించడంపై దృష్టి సారించిన మానవ వనరుల సాంకేతిక సంస్థ టైడీని కొనుగోలు చేస్తున్నట్లు ఫెనోమ్ ఈరోజు ప్రకటించింది. ఈ ఐదో స్వాధీనం మరియు ఇంటెలిజెంట్ టాలెంట్ ఎక్స్ పీరియన్స్ ప్లాట్‌ఫామ్ పోర్ట్ ఫోలియోకు ఈ అదనపు జోడింపు ఉద్యోగులకు ఉత్పాద కత కోసం సన్నద్ధమయ్యే సమయాన్ని తగ్గించడానికి ఫెనోమ్ కు గల విజన్ ను బలపరుస్తుంది. అదే స మయంలో హెచ్ ఆర్ ప్రాక్టీషనర్స్ కు సమర్థవంతమైన అనుభవాలను అందిస్తుంది. ఇవన్నీ ఒకే ప్లాట్‌ఫామ్ నుండి సృష్టిస్తుంది. ఈ స్వాధీనం గురించి ఫెనోమ్ సీఈఓ, సహ-వ్యవస్థాపకుడు మహే బైరెడ్డి మాట్లాడుతూ, "టైడీ చేరికతో, మేం ఆయా సంస్థల ఉద్యోగులు మొదటి నుండి ఉత్పాదకతను కలిగి ఉండేలా సంస్థలకు సాధికారికత అం దించడానికి సిద్ధంగా ఉన్నాం. ఆన్‌బోర్డింగ్ అనేది టాలెంట్ జర్నీలో కీలకమైన సందర్భం. ఇక్కడ అభ్యర్థులు ఉద్యోగులుగా మారుతారు మరియు ప్రతిభ గల నాయకులు వారిని విజయం సాధించేందుకు నియమిం చుకోవచ్చు. టైడీతో మేం అద్భుతమైన ఎండ్-టు-ఎండ్ టాలెంట్ అనుభవాన్ని సృష్టించడానికి అభ్యర్థులు, ఉద్యోగుల మధ్య సంబంధాన్ని మరింత బలోపేతం చేస్తాం. ఉద్యోగి మొదటి రోజు ముందు వరకు అవసర మైన కార్యాచరణ దశలు, ధృవీకరణలు, డాక్యుమెంటేషన్‌ను పూర్తి చేయడానికి వీలు కల్పిస్తుంది. ప్రతిభా వంతులను పొందడానికి తోడ్పడుతుంది. ప్రతిభ నిర్వహణ బృందాల కీలకమైన అవసరాలను ఇది పరిష్క రిస్తుంది. ఇది ఉద్యోగులపై శాశ్వతమైన, సానుకూల ప్రభావాన్ని చూపేలా కొత్త నియామకాలకు సంబంధిం చి వేగవంతమైన, పారదర్శకమైన, సులభమైన అనుభవాన్ని సృష్టిస్తూ ఉత్పాదకతకు సమయాన్ని తగ్గిస్తుంది" అని అన్నారు. టైడీ ప్రారంభమైనప్పటి నుండి, ప్రతి ఒక్కరికీ పని సజావుగా సాగాలని మేం కోరుకున్నాం" అని టైడీ సహ వ్యవస్థాపకుడు కిరణ్ మీనన్ అన్నారు. "వ్యక్తిగత-ఆధారిత విభజన, ఇంటిగ్రేషన్‌లు, ఆటోమేషన్, ఇంటెలిజెన్స్ ను ఒకే పరిష్కారంగా కలపడం ద్వారా ఆన్‌బోర్డింగ్ అనుభవాలు, సంక్లిష్ట హెచ్ఆర్ కార్యకలాపాల ను మెరుగుపరచడానికి అవకాశం ఉందని మేం గ్రహించాం. పరిశ్రమలో అత్యుత్తమ నియామకం, వృద్ధి, మరియు రిటెన్షన్ ఫలితాలను అందించడానికి టైడీ సాంకేతికత, వర్క్ ఫ్లోలు ఫెనామ్ సమగ్ర విధానంలో కీల కాంశంగా మారుతాయని మేం విశ్వసిస్తున్నాం" అని అన్నారు.

అయోధ్యలో ఎస్‌పి అభ్యర్థి గెలుపు శ్రీరాముడి తీర్పు

-యుపిలో ఎస్‌పి 80 ఎంపి సీట్లు గెలిచినా ఇవిఎంలపై నమ్మకం లేదు

- ఎస్‌పి అధినేత, ఎంపి అఖిలేష్ యాదవ్

న్యూ ఢిల్లీ జూలై 2 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: అయోధ్యలో ఎస్‌పి అభ్యర్థి గెలుపు శ్రీరాముడి తీర్పు అని ఎస్‌పి అధినేత, ఎంపి అఖిలేష్ యాదవ్ తెలిపారు. అయోధ్యంలో అసత్యంపై సత్యం గెలిచిందని, రామమందిరంపై బిజెపి రాజకీయాలు చేసి ఓడిపోయిందని ధ్వజమెత్తారు. పార్లమెంటు సమావేశాలు సందర్భంగా లోక్ సభలో అఖిలేష్ ప్రసంగించారు. గంగానదిని శుభ్రం చేయనందుకే ఉత్తర ప్రదేశ్ ఓటర్లు బిజెపికి బుద్ధి చెప్పారని, యుపిలో వర్షాలకు నగరాలన్నీ చెరువులుగా మారాయని, పదేళ్లలో యుపిలో బిజెపి ఎం అభివృద్ధి చేయలదేని, ఢిల్లీలాగా యుపిలో ఒక్క ఎక్స్‌ప్రెస్‌వే నిర్మించలేదని, పిఎం మోడీ చేసి వాగ్దానాలను మర్చిపోయారని అఖిలేష్ మండిపడ్డారు. లోక్ సభ ఎన్నికలలో ఇండియా కూటమిదే నైతిక విజయమని, ఎన్‌డిఎ నడిచే ప్రభుత్వం కాదు అని, పడిపోయే ప్రభుత్వం అని, బిజెపి 400 సీట్ల ఎజెండా ఫెయిల్ అయ్యిందని చురకలంటించారు. ఆకలి, సంతోషం సూచిల్లో ఎక్కడున్నామో ముందు చూసుకోవాలని. ఆ



తరువాత ట్రిలియన్ డాలర్ల ఎకానమీపై ఆలోచన చేయాలని సూచించారు. దేశంలో పంటకు మద్దతు ధర దక్కడం లేదని, ఎన్‌డిఎ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వదలుచుకోలేదని, అందుకే పేపర్ల లీకులు జరుగుతున్నాయని అఖిలేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవిఎంలు తొలగించేదాకా తమ పోరాటం ఆగదని, యుపిలో ఎస్‌పి 80 ఎంపి సీట్లు గెలిచినా ఇవిఎంలపై నమ్మకం లేదన్నారు.

భద్రాచలం విలీన గ్రామాలపై చొరవతీసుకోండి - రేవంత్ కు మంత్రి తుమ్మల లేఖ

ఖమ్మం, జులై 2 :భద్రాచలం విలీన గ్రామ పంచాయితీల పై చొరవ తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి కి మంత్రి తుమ్మల లేఖ రాశారు. ఇద్దరు సీఎం లు రేవంత్ రెడ్డి చంద్రబాబు ఆరో తేదీన భేటీ నేపథ్యంలో ఏపీ లో విలీనమైన ఎటపాక గుండాల పురుషోత్తమ పట్నం ..కన్నాయిగూడెం పిచుకుల పాడు గ్రామ పంచాయి తీలను భద్రాచలం లో కలపాలని విన్నవించారు.

రాష్ట్ర విభజన నేపథ్యంలో ఏపీ లో విలీనమైన ఏడు మండలాలు.. భద్రాచలం పట్టణం మినహా మిగతా గ్రామాలు ఏపీ లో విలీనం అయ్యాయని, .శ్రీ రాముడు కొలువైన రామాలయం తో టెంపుల్ టౌన్ గా భద్రాచలం ఉందన్నారు. భద్రాచలం పట్టణం శివారు నుంచి ఏపీ లో విలీన మవ్వడం తో డంపింగ్ యార్డుకు స్థలం లేదని, భద్రాచలం నుంచి చర్ల ప్రధాన రహదారి లో ఎటపాక ఆంధ్రాలో కలవడం తో అంతరాష్ట్ర సరిహద్దు సమస్యలు ఎదుర్కొంటున్నారని మంత్రి తుమ్మల అన్నారు.

భద్రాచలం నుంచి చర్ల వెళ్ళేవారు ప్రధాన రహదారి పై ప్రయాణం లో విలీన గ్రామాల వల్ల ఏపీ మీదుగా రాకపోకల్లో సాంకేతిక పాలనాపరమైన సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. .భద్రాచలం రామాలయం దేవస్థానం భూములు పురుషోత్తమ పట్నం గ్రామంలో ఉండటం తో భూములు పై ఆలయ అధికారులు పర్యవేక్షణ కు పాలనా పరమైన ఇబ్బందులు ఉన్నాయని, భద్రాచలం అనుకొని ఉన్న ఐదు గ్రామ పంచాయి తీల వారు తెలంగాణ లో కలపాలం టూ పంచాయితీ తీర్మానాలు చేశారన్నారు. .ప్రజా విజ్ఞప్తులు దృష్టిలో పెట్టుకొని భౌగోళిక పరమైన విభజన తో ఇబ్బందులు పడుతున్న ఐదు గ్రామ పంచాయితీలను ఇద్దరు ముఖ్యమంత్రులు వరిపాలనా సౌలభ్యం ప్రజా సంక్షేమం కోసం భద్రాచలం లో కలిపేలా నిర్ణయం తీసుకోవాలని మంత్రి తుమ్మల లేఖలో విజ్ఞప్తి చేశారు.

ట్రిపుల్ ఆర్ భూ నిర్వాసితుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి.

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.

సంగారెడ్డి జూలై 02(నేటి నిజం ప్రతినిది) సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో నేషనల్ హైవే అధికారులు, సంగారెడ్డి ,ఆందోల్ రెవిన్యూ అధికారులు, సర్వే ల్యాండ్ రికార్డు అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వ ఆదేశాలమేరకు ట్రిపుల్ ఆర్ భూసేకరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలనీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు . సంగారెడ్డి పరిధిలో ట్రిపుల్ ఆర్ కొరకు గుర్తించిన పంతొమ్మిది గ్రామాల పరిధిలో చేపట్టిన భూసేకరణ, మొత్తం 712 ఎకరాలకు చెందిన భూ నిర్వాసితుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. భూ సమస్యలు ఉంటే సర్వే చేసి నివేదికలు అందజేయాలని తెలిపారు . ట్రిపుల్ ఆర్ వలన జాతీయ రహదారులతో రీజనల్ రోడ్ అనుసందానం , పట్టాణ ,వాణిజ్య , అభివృద్ధి , నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు అందుతాయని భూనిర్వాసితులకు తెలియజేయాలని అన్నారు .

ఈ సమావేశం లో జాతీయ రహదారుల ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళీధర్ , డి డి సర్వే ల్యాండ్ రికార్డు ఇణేష్ , ఆర్ డి ఓ లు వసంత కుమారి ,పాండు , తహసీల్దార్లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

తిరుపతి దేవస్థానం జగన్మోహన్ రెడ్డి ఎస్టేట్‌గా మారిపోయింది

- బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్ రెడ్డి

హైదరాబాద్ జూలై 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స);జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రపంచ ఆధ్యాత్మిక రాజధాని తిరుమల ఆయన ఎస్టేట్ గా మారిపోయిందని బిజెపి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి భానుప్రకాష్ రెడ్డి అన్నారు. 81 మందితో ధర్మకర్తల మండలి నియమించారు. అందులో చాలామంది పై నేరచరిత్ర కలిగినవారు. కేసుల్లో మునిగినవారే నన్నారు. మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యాలయం లో మీడియా సమావేశం లో పార్టీ తెలంగాణా రాష్ట్ర అధికార ప్రతినిధి ప్రకాష్ రెడ్డి తో కలిసి మాట్లాడారు. దేశంలో ఏ ఆలయం నుంచి పంచాయతీలకు, మున్సిపాలిటీలకు నిధుల బదలాయింపు జరగడం లేదన్నారు. టీటీడీ చైర్మన్ గా వ్యవహరించిన కరుణాకర్ రెడ్డి టీటీడీ ఇంజినీరింగ్ వర్క్స్ లో కమీషన్ తీసుకున్నారని గతంలో అనేక ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. జగన్ ప్రభుత్వంలో తిరుమల దేవస్థానం నుంచి నిధులను మున్సిపల్ కార్పొరేషన్ కు బదలాయించే ప్రయత్నం చేశారు. దీనిపై బిజెపి అనేకసార్లు ప్రశ్నించిందన్నారు. గత ఐదేళ్ల కాలంలో నిధుల మళ్లింపు, అవినీతి నిగ్గుతేల్చేందుకు ఏపీ స్టేట్ విజిలిన్స్ విచారణ జరుపుతోందన్నారు. వేంకటేశ్వర స్వామివారి ఖజనా జోలికొచ్చి భక్తుల మనోభావాలను దెబ్బతీసిన గత వైసీపీ ప్రభుత్వానికి ఇటీవలి ఎన్నికల్లో గుణపాఠం తప్పలేదన్నారు.

4, 5 తేదీల్లో పలు ప్రాంతాల్లో నీటిసరఫరాకు అంతరాయం

హైదరాబాద్, జులై 2 :హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఈ నెల 4, 5 తేదీల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని హైదరాబాద్ వాటర్ బోర్డు ప్రకటించింది. సింగూరు ఫేజ్ 3, 4 సబ్ స్టేషన్ల మరమ్మతుల కారణంగా తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని తెలిపింది. పెద్దాపూర్, కంది సబ్ స్టేషన్‌లలో మరమ్మతులు నిర్వహించనున్నట్లు తెలిపింది. ఎలాంటి అసౌకర్యం కలగకుండా నీటిని పొదుపుగా వాడుకోవాలని హైదరాబాద్ వాటర్ బోర్డు కోరింది.

ఫిరాయింపులకు కేరాఫ్ అడ్రస్ బీఆర్ఎస్ పార్టీనే..

- అసెంబ్లీ ,పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బండకేసి కొట్టినా కేటీఆర్ కు ఇంకా బుద్ధి రాలేదు

-విద్యార్థులు,నిరుద్యోగులను రెచ్చ గొట్టి వాళ్ళ ప్రాణాలతో చెలగాటం అడుతున్నారు

-అనవసరంగా టైం వెస్ట్ చేసుకోకుండా పోటీ పరీక్షలకు ప్రిపేర్ కండి

-నిరుద్యోగులకు పీసీసి అధికార ప్రతినిధి భవాని రెడ్డి విజ్ఞప్తి

హైదరాబాద్ జూలై 2 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);అసెంబ్లీ ,పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బండకేసి కొట్టినా కేటీఆర్ కు ఇంకా బుద్ధి రాలేదని, లిక్కర్ కేసులో కవితకు బెయిల్ రాలేదని ఆందోళనలు కేటీఆర్, కేసీఆర్ ఉన్నారని పీసీసి అధికార ప్రతినిధి భవాని రెడ్డి విమర్శించారు. పార్టీ ఫిరాయింపుల కు పాల్పడింది ముందు బీఆర్ఎస్ పార్టీనే కదా..పిరాయింపులకు కేరాఫ్ అడ్రస్ బీఆర్ఎస్ పార్టీనే అని అన్నారు. మంగళవారం గాంధి భవన్ లోకేఎస్వి చారి,లింగం యాదవ్ తో కలిసి మాట్లాడారు. పార్టీహరీష్ రావు విద్యార్థులను,నిరుద్యోగులను రెచ్చ గొట్టి వాళ్ళ ప్రాణాలతో చెలగాటం అడుతున్నాడని దుయ్యబట్టారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రభుత్వం ముందుకు వెళుందని,అనవసరంగా టైం వెస్ట్ చేసుకోకుండా పోటీ పరీక్షలకు ప్రిపేర్ కావాలని నిరుద్యోగుల విజ్ఞప్తి చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరునెలల్లో నే 30 వేల ఉద్యోగాలు చేపట్టిందన్నారు.

రాహుల్ గాంధీ పై బిజెపి నేతల ట్రోల్ బాధాకరం: కేఎస్వి చారి

అనంతరం కేఎస్వి చారి మాట్లాడుతూ రాహుల్ గాంధీ పై బిజెపి నేతల ట్రోల్ బాధాకరం అన్నారు. ఆయన ఏ ఒక్క మతాన్ని ఉద్దేశించి మాట్లాడలేదన్నారు. దేశంలో ఒక మతాన్ని

దూరం చేసే కుట్ర జరుగుతుందని అన్నారు. ఈ దేశం మతాన్ని ప్రోత్సహిస్తే మనకు,అంబేద్కర్,అబ్దుల్ కలాం లాంటి గొప్ప నేతలు దొరికేవారా? అని ప్రశ్నించారు. మతం పేరుతో బీజేపీ దేశాన్ని ఎలుతుందన్నారు. దేశం కోసం రాహుల్ గాంధీ కుటుంబం పణంగా పెట్టిన విషయాన్ని ఈ సందర్భంగా చారి గుర్తు చేసారు.

విద్యార్థుల జీవితాలతో చలగాటం ఆడుకుంటున్న బిజెపి,బీఆర్ఎస్: లింగం యాదవ్

లింగం యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులను రెచ్చగొట్టి వాళ్ళ జీవితాలతో బిజెపి,బీఆర్ఎస్ లు అడుకుంటున్నాయి నిరుద్యోగుల పేరుతో బీజేపీ,బిఆరెస్ పార్టీలు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన నడుస్తుందని,పది ఏండ్లలో రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలో ఉంది ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారు చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ హాయంలో 16 పేపర్లు లీక్ అయ్యాయిఏ సమస్యలైన ప్రభుత్వం పరిష్కరించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఉద్యోగాలు అడిగితే పకోడీ అన్న చరిత్ర బిజెపిదని,దేశంలో అన్ని శాఖల్లో ఖాళీలు ఉన్నవిఏదైనా ఉంటే ప్రభుత్వానికి సూచనలు ఇవ్వండి తప్ప ఉద్యోగాల పేరుతో నిరుద్యోగులను రెచ్చగొట్టొద్దువిద్యార్థుల పేరుతో రాజకీయాలు చేయొద్దని లింగం యాదవ్ హితవు పలికారు.

ప్రజలు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి..

-జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్.

-ఆకతాయిల ఆగడాలకు చెక్.. సుమారు 3-లక్షల విలువ గల 72-మాడిఫైడ్ సైలెన్సర్స్ ధ్వంసం..

-సైలెన్సర్లు మార్పు చేస్తే క్రిమినల్ కేసులు నమోదు..

- జిల్లా ప్రజల సురక్షిత ప్రయాణానికి ట్రాఫిక్ ఎన్ఫోర్స్మెంట్.

సంగారెడ్డి జూలై 2 (నేటి నిజం ప్రతినిది) సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ నందు జిల్లా ఎస్పీ మీడియాతో మాట్లాడుతూ.. ద్విచక వాహనదారులు సైలెన్సర్ మాడిఫై చేసి పెద్ద శబ్దాలతో సౌండ్-పొల్యూషన్ చేస్తూ, సామాన్య ప్రజానికానికి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, అలాంటి వాహనదారులను గుర్తించడానికై సంగారెడ్డి ట్రాఫిక్ పోలీసులు గత వారం రోజులుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ మాడిఫైడ్ సైలెన్సర్లు గల 72-ద్విచక్ర వాహనాలను గుర్తించి వాటి నుండి సైలెన్సర్స్ తీసివేయించి మంగళవారము నాడు కలెక్టరేట్ ఎదురుగా రోడ్డు రోలర్ తో తొక్కిస్తు ధ్వంసం చేసారు. ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను మాత్రమే వినియోగించాలని, సైలెన్సర్లను ఎలాంటి మార్పు చేసిన వాహన దారుడితో పాటు సైలెన్సర్ మాడిఫై చేసిన మెకానిక్ లపై కూడా క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. తిరిగి మాడిఫైడ్ సైలెన్సర్లు వినియోగించినట్లైతే అట్టి వాహనదారుల లైసెన్సు రద్దు చేసి, అట్టి వాహనాన్ని సీజ్ చేయించడం జరుగుతుందని హెచ్చరించారు.

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనదారులు కంపెనీ-సైలెన్సర్ స్థానంలో అధిక శబ్దం వచ్చే సైలెన్సర్ల ఏర్పాటుపై

సంగారెడ్డి జిల్లా ట్రాఫిక్ పోలీసులు ఉక్కుపాదం మోపుతూ స్పెషల్ డ్రైవ్స్ నిర్వహించడం జరుగుతుంది అన్నారు. జిల్లా ప్రజల సురక్షిత ప్రాయాణానికి సంగారెడ్డి జిల్లా పోలీసు శాఖ వివిధ రకాల ఎన్ఫోర్స్మెంట్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అందులో భాగంగానే ట్రాఫిక్ సిగ్నల్స్, యు-టర్న్, ఫ్రీలెఫ్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని, రోడ్డు ప్రమాదాలను నివారించడానికి నాకబందీ చేసి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం, ఉదయం, సాయంత్రం స్కూల్/కళాశాల బస్సు డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుంది అన్నారు.

సంగారెడ్డి జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా రోడ్డు ప్రమాదాల నివారణకై పోలీస్ శాఖ చేస్తున్న వివిధ రకాల కార్యక్రమాలలో జిల్లా ప్రజలు కూడా భాగస్వాములు కావాలని, మాడిఫైడ్ సైలెన్సర్స్ గాని మాడిఫైడ్ నెంబర్ ప్లేట్స్ గాని ఉపయోగించకూడదని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయరాదని ప్రజలకు తెలియజేశారు.

సమాజ శ్రేయస్ కోసం కృషి చేసే పోలీస్ శాఖకు మీ వంతు సహాయ సహకారాలు ఉండాలని ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ. సంజీవరావు, సంగారెడ్డి డియస్పి సత్యయ్య గౌడ్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సుమన్, సంగారెడ్డి-టౌన్ ఇన్స్పెక్టర్ భాస్కర్, సంగారెడ్డి రూరల్ ఇన్స్పెక్టర్ అశోక్, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గత సంవత్సరంతో పోలిస్తే 2024 జూన్‌లో బొగ్గు ఉత్పత్తి లో విశేష వృద్ధి

న్యూఢిల్లీ, జులై 2 :భారతదేశంలో బొగ్గు ఉత్పత్తి 2024 జూన్ లో 84.63 మెట్రిక్ టన్నుల కు (ఎమ్ టి) (తాత్కాలికం) చేరుకొంది. మునుపటి సంవత్సరం లో ఇదే కాలం లో 73.92 మెట్రిక్ టన్నులు గా ఉన్న బొగ్గు ఉత్పత్తి స్థాయి తో పోలిస్తే ఇది 14.49 శాతం వృద్ధి కి సమానం. 2024 జూన్ లో, కోల్ ఇండియా లిమిటెడ్ (సిఐఎల్) 63.10 ఎమ్ టి ల (తాత్కాలికం) మేరకు బొగ్గు ఉత్పత్తిని సాధించింది; గత సంవత్సరం 57.96 ఎమ్ టి గా ఉన్న బొగ్గు ఉత్పత్తి తో పోలిస్తే 8.87 శాతం వృద్ధి ని ఇది నూచిస్తున్నది. దీనికి అదనంగా, కేప్టివ్/ ఇతర సంస్థల బొగ్గు ఉత్పాదన 2024 జూన్ లో 16.03 ఎమ్ టి (తాత్కాలికం) స్థాయి లో ఉంది. ఇది పూర్వపు సంవత్సరం ఇదే కాలం లోని 10.31 ఎమ్ టి లతో పోల్చి చూసినప్పుడు 55.49 శాతం వృద్ధి ని ప్రతిబింబిస్తున్నది.

భారతదేశం యొక్క బొగ్గు రవాణా 2024 జూన్ నెల లో 85.76 ఎమ్ టి (తాత్కాలికం) స్థాయి కి చేరుకొంది; క్రితం సంవత్సరం ఇదే కాలం లో నమోదు అయిన బొగ్గు రవాణా 77.86 ఎమ్ టి గా ఉండగా, ప్రస్తుతం పెరుగుదల 10.15 శాతం ఉందన్న మాట. సిఐఎల్ 2024 జూన్ లో 64.10 ఎమ్ టి (తాత్కాలికం) బొగ్గు ను రవాణా చేసింది. ఇది మునుపటి సంవత్సరం జూన్ మాసం లో ఈ సంస్థ రవాణా చేసిన 60.81 ఎమ్ టి తో పోల్చి చూసినప్పుడు 5.41 శాతం వృద్ధి తాజా గా చోటు చేసుకొంది. దీనికి అదనంగా కేప్టివ్ / ఇతర సంస్థల డిస్‌పాచ్ లు జూన్ లో 16.26 ఎమ్ టి (తాత్కాలికం) గా నమోదు అయి, పూర్వపు సంవత్సరం లోని 11.30 ఎమ్ టి స్థాయి కంటే 43.84 శాతం అధికం గా ఉంది.

దీనికి అదనం గా, బొగ్గు వ్యాపార సంస్థల వద్ద ఉన్న నిలవలు 2024 జూన్ నెలాఖరు నాటికి గమనించదగినంత గా పెరిగి 95.02 ఎమ్ టి కి (తాత్కాలికం) చేరాయి. ఈ పరిణామం బొగ్గు రంగం లో పటిష్టమైన పనితీరు ను మరియు ప్రభావశీలత్వాన్ని చాటిచెప్తూ, ఆకర్షణీయమైనటువంటి 41.68 శాతం వార్షిక వృద్ధి రేటు ను సూచించింది. అదే కాలం లో, థర్మల్ పవర్ ప్లాంట్స్ (టిపిపి) దగ్గర ఉన్న బొగ్గు రాశి కూడా గణనీయం గా వృద్ధి చెంది దీనిలో 30.15 శాతం వార్షిక వృద్ధి రేటు తో 46.70 ఎమ్ టి (తాత్కాలికం) గా ఉంది. ప్రధాన మంత్రి యొక్క "ఆత్మ నిర్భర్ భారత్'' దృష్టికోణాని కి అనుగుణం గా, శక్తి రంగం లో సుస్థిర అభివృద్ధి మరియు స్వయం సమృద్ధి ల సాధన దిశ లో బొగ్గు మంత్రిత్వ శాఖ సాగిస్తున్నటువంటి యాత్ర కు చోదకం గా అలుపెరుగని ప్రయాసల ను మరియు వ్యూహాత్మక కార్యక్రమాల ను చేపడుతున్నది.

దేశవ్యాప్తంగా విస్తరించిన రుతుపవనాలు.. ఏపీ సహా పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు : ఐఎండీ

హైదరాబాద్, జులై 2 : నైరుతి రుతుపవనాలు నిర్ణీత సమయానికంటే ముందే దేశవ్యాప్తంగా విస్తరించాయని భారత వాతావరశాఖ వెల్లడించింది. రాజస్థాన్, హర్యానా, పంజాబ్‌లోని మిగతా ప్రాంతాలను రుతుపవనాలు తాకాయని ఐఎండీ పేర్కొంది. ఇంతకు ముందు జూలై 8 వరకు విస్తరించే అవకాశం ఉందని అంచనా వేసిన ఐఎండీ.. తాజాగా మంగళవారం దేశవ్యాప్తంగా అన్ని ప్రాంతాలను రుతుపవనాలు తాకాయని పేర్కొంది. ఈ ఏడాది రుతుపవనాలు సాధారణం కంటే ముందే కేరళ, ఈశాన్య ప్రాంతాలకు విస్తరించిన విషయం తెలిసిందే. మరో వైపు రాబోయే పలు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందంటూ రెడ్, ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది. మంగళవారం ఉత్తరాఖండ్, అసోం, మేఘాలయలో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది.



అక్రమంగా గంజాయి తరలిస్తున్న నిందుతుడి అరెస్ట్

- 14.590 కిలోల గంజాయి సీజ్

-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

రాజన్న సిరిసిల్ల, జులై 2 (నేటినిజం ప్రతినిధి): అక్రమంగా గంజాయి తరలిస్తున్న నిందుతుడిని మంగళవారం అరెస్ట్ చేసి, 14.590 కిలోల గంజాయి సీజ్ చేసినట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ వివరాలు వెల్లడించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఒడిశా రాష్ట్రానికి చెందిన పుర్టీ బిర్త అనే వ్యక్తి ఒడిశా రాష్ట్రం లోని సబరంగాపూరు నుండి గుర్తు తెలియని వ్యక్తుల వద్ద గంజాయి కొనుగోలు చేసి అక్కడి నుండి వేములవాడ, సిరిసిల్ల చుట్టుపక్కల ప్రాంతాలలో గంజాయికి అలవాటు పడిన వారికి ఎక్కువ ధరకు అమ్మడానికి వేములవాడ పట్టణ పరిధిలోని చెక్కపల్లి రోడ్ వైపు నడుచుకుంటూ జులై 1వ తేదీ మద్యాహ్న సమయంలో వస్తున్నాడన్న నమ్మదగిన సమాచారం మేరకు వేములవాడ పోలీసులు అట్టి వ్యక్తిని చెక్కపల్లి రోడ్ లోని పెద్దమ్మ గుడి దాటినా తరువాత పట్టుకొగా అతని వద్ద ఉన్న నిషేదిత 14.590 కీలోల గంజాయిని సీజ్ చేసి పై వ్యక్తుని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందని ఎస్పీ తెలిపారు.

జిల్లాలో గంజాయి నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గంజాయి నిర్మూలనలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని, గంజాయి కొన్న, సేవించిన, రవాణా చేసిన, విక్రయించిన కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో గంజాయికి సంబంధించిన సమాచారం సబంధిత పోలీస్ వారికి, డయల్ 100 కి సమాచారం అందించి గంజాయి రహిత జిల్లాగా మర్చడంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని కోరారు.

యువత డ్రగ్స్ భారిన పది బంగారు భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని, గంజయి రహిత జిల్లాగా మార్చడానికి స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి అక్రమ గంజాయి రవాణాపై జిల్లా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించి ఉక్కుపాదం మోపుతున్నారని, 2024 సంవత్సరంలో ఈ రోజు వరకు జిల్లాలో 41 కేసులలో 99 మందిని అదుపులోకి 34 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. గంజాయికి అలవాటు పడిన వారిని వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించి గంజాయి వలన కలుగు అనర్థాలపైన ,ఒకసారి కేసుల పాలైతే జరిగే నష్టాల గురించి అవగాహన కల్పించడం జరిగిందన్నారు. గంజాయికి అలవాటు పడి మనుకోలేని స్థితిలో ఉన్నవారికోసం జిల్లాలో డి ఆడిక్షన్ సెంటర్ ఏర్పాటు చేసి వైద్యుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఈ సమావేశంలో సిఐలు వీరప్రసాద్, శ్రీనివాస్, ఎస్ఐలు ఆంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆగస్టు రెండోవారంలో నీట్-పీజీ పరీక్ష నిర్వహణ..!

న్యూఢిల్లీ, జులై 2 : పీజీ వైద్యవిద్యా కోర్సుల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించే నేషనల్ ఎలిజిబిలిటీ కం ఎంట్రన్స్ టెస్ట్ - పోస్ట్ గ్రాడ్యుయేట్ 2024 పరీక్ష వచ్చేనెల రెండోవారంలో జరుగనున్నది. సవరించిన పరీక్షా తేదీని వారంలోపు ప్రకటిస్తామని మంగళవారం అధికార వర్గాలు తెలిపాయి. ఆరోగ్యశాఖ, జాతీయ వైద్యశాస్త్ర పరీక్షల మండలి (ఎన్బీఈ ఎంఎన్) అధికారులతో కేంద్ర హోంశాఖ అధికారులు సోమవారం సమావేశమయ్యారు. నీట్- పీజీ 2024 ఎంట్రన్స్ ఆన్‌లైన్‌లో నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో నీట్-పీజీ 2024 పరీక్ష నిర్వహణకు తీసుకోవాల్సిన చర్యలపై టెక్నికల్ పార్టనర్ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), సైబర్ సెల్ అధికారులు చర్చించారు.

నీట్-పీజీ పరీక్ష తేదీతోపాటు ఈ నెల ఆరో తేదీన జరిగే విదేశీ వైద్యవిద్యా గ్రాడ్యుయేట్ల పరీక్ష నిర్వహణకు సమర్థవంతమైన వ్యవస్థ రూపకల్పనపై చర్చించినట్లు అధికార వర్గాలు తెలిపాయి. సమర్థవంతంగా పరీక్ష నిర్వహణకు అవసరమైన చర్యలపైనా చర్చించారు. ఈ సమావేశంలో పాల్గొన్న టీసీఎస్ ప్రధాన ఎగ్జిక్యూటివ్‌ల బృందం.. పరీక్ష నిర్వహణా పద్ధతిలో వివిధ అంశాలను అధికారులకు వివరించినట్లు తెలుస్తున్నది.

ముందుగా నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం గత నెల 23న నీట్-పీజీ పరీక్ష జరుగాల్సి ఉంది. కానీ కాంపిటీటివ్ పరీక్షల సమగ్రతపై విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ముందు జాగ్రత్త చర్యగా ఒక రోజు ముందు గత నెల 22న 'నీట్-పీజీ 2024' పరీక్షను వాయిదా వేస్తున్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. నీట్ యూజీ 2024 పరీక్షలు అవకతవకలు జరిగాయని, ప్రశ్నాపత్రం లీకైందన్న ఆరోపణలతో విద్యార్థులు, విపక్షాలు ఆందోళనకు దిగాయి. నీట్ యూజీ పరీక్షను రద్దు చేయాలని కోరుతూ విద్యార్థులు దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారణ చేపట్టిన సంగతి తెలిసిందే. వివిధ రాష్ట్రాల హైకోర్టుల్లో ఈ విషయమై దాఖలైన పిటిషన్లను తమకు బదిలీ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.

సీనియర్ నాయకుడి మైలారం రాముని పరామర్శించిన చల్మెడ

రాజన్న సిరిసిల్ల, జులై 2 (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణ బిఆర్ఎస్ నాయకుడు మైలారం రాము తల్లి మైలారం లక్ష్మికి ఇటీవల తన కంటికి శస్త్ర చికిత్స జరిగింది. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు లక్ష్మి ని పరామర్శించి ఆరోగ్యం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు.

వారి వెంట మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవిరాజు, సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, పట్టణ కౌన్సిలర్లు నిమ్మశేట్టి విజయ్, గోలి మహేష్, మారం కుమార్, జోగిని శంకర్, సీనియర్ నాయకులు వెంగళ శ్రీకాంత్ గౌడ్, సుంకపాక రాజు, ప్రేమ్ చారి, రూరల్ మండలం అధ్యక్షు గోసుకుల రవి, రఫిక్, ఉమర్, తదితరులు ఉన్నారు.

శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో చల్మెడ పూజలు

రాజన్న సిరిసిల్ల, జులై 2 (నేటినిజం ప్రతినిధి): వేములవాడ శ్రీ రేణుక ఎల్లమ్మ బోనాల మహోత్సవాన్ని పట్టణ గౌడ కులస్తులు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా జరిగాయి. సందర్భంగా ఈ వేడుకకు ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీ నరసింహరావు గారు వేములవాడ మున్సిపల్ చైర్మన్ రామతీర్థపు మాధవిరాజు, సీనియర్ నాయకులు మనోహర్ రెడ్డితో కలిసి హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా వారికి గౌడ కులస్తులు స్వాగతం పలికి శాలువతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ మహోత్సవంలో పట్టణ కౌన్సిలర్లు నిమ్మ శెట్టి విజయ్, మారం కుమార్, నరాల శేఖర్, జోగిని శంకర్, గోలీ మహేష్, సిరిగిరి రామ చందర్, సీనియర్ నాయకులు కొండ కనుకయ్య, ముద్రకోల వెంకటేశం, నేరెళ్ల శ్రీధర్ గౌడ్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, గజ్జెల రమేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, పొన్నం శ్రీధర్ గౌడ్, రూరల్ మండలాధ్యక్షుడు గోసుకుల రవి, సుంకపాక రాజు, మైలారం రాము, సందీప్, రాకేష్, తదితరులు ఉన్నారు.

హైదరాబాద్‌లోని బేగంపేట్‌లో ఆయుధ వ్యవస్థల పాఠశాలను ప్రారంభించిన వాయు సేన ప్రధాన అధికారి

న్యూఢిల్లీ, జులై 2 :ఆయుధ వ్యవస్థ ల పాఠశాల వెపన్ సిస్టమ్స్ స్కూల్ (డబ్ల్యుఎస్ఎస్) ను హైదరాబాద్ లోని బేగంపేట్ వాయుసేన స్థావరం లో 2024 జులై 1 వ తేదీ న వాయు సేన ప్రధాన అధికారి (చీఫ్ ఆఫ్ ఎయర్ స్టాఫ్ .. సిఎఎస్) ఎయర్ చీఫ్ మార్శల్ శ్రీ వి.ఆర్. చౌధరి ప్రారంభించడం తో భారతీయ వాయు సేన (ఐఎఎఫ్) యొక్క చరిత్ర లో ఒక నూతన అధ్యాయాని కి నాందీ ప్రస్తావన జరిగింది. 2022 వ సంవత్సరం లో ఐఎఎఫ్ యొక్క వెపన్ సిస్టమ్ (డబ్ల్యుఎస్) శాఖ లో అధికారుల నూతన బ్రాంచ్ కు ఆమోదం లభించిన తరువాత ఈ పరిణామం చోటు చేసుకొంది. భారతీయ వాయు సేన ను రాబోయే కాలాని కి తగిన సేన గా తీర్చిదిద్దడం లక్ష్యం గా పెట్టుకొని ఈ కొత్త శిక్షణ సంస్థ ను ఏర్పాటు చేయడం తో మొత్తం మీద సాయుధ దళాలు, మరీ ముఖ్యం గా భారతీయ వాయు సేన ఒక పెద్ద ముందంజ ను వేసినట్లు అవుతోంది.

వెపన్ సిస్టమ్స్ స్కూల్ కమాండెంట్, ఎయర్ వైస్ మార్శల్ ప్రేమ్ కుమార్ కృష్ణస్వామి సిఎఎస్ కి స్వాగతం పలికారు. ఈ ప్రారంభ కార్యక్రమం లో పాలుపంచుకొన్నఎయర్ మార్శల్ శ్రీ నాగేశ్ కపూర్, ట్రైనింగ్ కమాండ్ యొక్క ఎయర్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ లతో పాటు ఎయర్ ఫోర్స్ అకాడమీ, కమాండెంట్, కాలేజీ ఆఫ్ ఎయర్ వార్ ఫేర్, హకీం పేట వాయు సేన స్థావరం యొక్క ఎయర్ ఆఫీస్ కమాండింగ్, ఇంకా బేగంపేట్ లోని ఎయర్ ఫోర్స్ స్టేషన్ కు చెందిన స్టేషన్ కమాండర్ లు సహా ఐఎఎఫ్ లోని ఇతర సీనియర్ అధికారులు ఉన్నారు.సమకాలీన స్థితుల కు తగ్గట్లుగా ప్రభావశీలత ఆధారితమైనటువంటి శిక్షణ ను డబ్ల్యుఎస్ఎస్ అందించడం తో పాటు ఐఎఎఫ్ యొక్క భావి కాలం అవసరాల కు అనుగుణం గా నూతనం గా ఏర్పాటు చేసిన శాఖ యొక్క అధికారుల ను సన్నద్ధం చేయనుంది. డబ్ల్యుఎస్ఎస్ ను ప్రారంభించడం తో, డబ్ల్యుఎస్ బ్రాంచ్ యొక్క ఫ్లైట్ కేడెట్స్ వారి రెండో సమిస్టర్ తాలూకు శిక్షణ ను ఈ సంస్థ లో పొందనున్నారు. కొత్త శాఖ లో నాలుగు విభాగాలు ఉంటాయి; వాటిలో సుఖోయి-30 ఎమ్‌కెఐ, ఇంకా సి-130జె ల వంటి గగనతల వేదికల లో ఆయుధాల మరియు వ్యవస్థల నిర్వహించేందుకు ఉద్దేశించిన ఫ్లయింగ్ స్ట్రీమ్, దూరం నుండి విమానాన్ని నడపడానికి గాను రిమోట్ స్ట్రీమ్, నేల మీది నుండే నింగికి మరియు ఉపరితలం నుండి ఆకాశ మార్గాని కి, ఉపరితలం నుండి ఉపరితలం పైన దాడి చేసే ఆయుధ వ్యవస్థలు మరియు అంతరిక్షం ఆధారిత రహస్య సమాచారం మరియు ఇమేజరీ ని సంబాళించడం కోసం మిషన్ కమాండర్ మరియు ఆపరేటర్ లకు సంబంధించిన విభాగం కలిసి ఉంటాయి.

వాయు సేన ప్రధాన అధికారి మాట్లాడుతూ, ఆయుధ వ్యవస్థల పాఠశాల బ్రాంచ్ ని ఏర్పాటు చేయడం తో భూతల నిర్దేశిత మరియు ప్రత్యేక ఆయుధ వ్యవస్థల ఆపరేటర్ లు ఒక గొడుగు కిందకు వస్తారని, ఫలితంగా వాయు సేన యొక్క యుద్ధ నిర్వహణ సామర్థ్యం వృద్ధి చెందుతుందని తెలిపారు. సరికొత్తగా ఏర్పాటు చేసిన శాఖ లో బోధకులు మార్గదర్శి వంటి వారని, సంకల్పించినటువంటి యావత్తు శిక్షణ ప్రణాళిక కు వారు మూలస్థంభాలు గా ఉండి దృఢం గా నిలచి నిర్మయాత్మకం గా ఉండేటటువంటి వాయు శక్తి కి బోధకులు గా వ్యవహరిస్తారని ఉద్బోధించారు. ఈ పాఠశాల యొక్క వ్యవస్థాపక సభ్యుల ను సిఎఎస్ అభినందిస్తూ, సంబంధిత ఉద్యోగులు అందరూ ఈ పాఠశాల ను దేశం లో ఆయుధ వ్యవస్థల శిక్షణ కు ఒక నోడల్ సెంటర్ గా నిలబెట్టాలని విజ్ఞప్తి చేశారు.

వాయు సేన ప్రధాన అధికారి 2022 వ సంవత్సరం అక్టోబరు 8 వ తేదీ నాడు జరిగిన వాయు సేన దినం కవాతు కార్యక్రమం లో పాలుపంచుకొన్నప్పుడు వెపన్ సిస్టమ్స్ బ్రాంచి ని స్థాపించనున్నట్లు ప్రకటించారు.

జూలై 4న కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

తిరుపతి, జులై 2 : శ్రీనివాసమంగాపురం కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జూలై 4 న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించనున్నారు. శ్రీవారి సాలకట్ల సాక్షాత్కార వైభవోత్సవాలు జూలై 10 నుంచి 12వ తేదీ వరకు జరుగనున్న సందర్భంగా ఈ ఉత్సవాలకు ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని ఆలయ అధికారులు తెలిపారు.

గురువారం తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం అనంతరం ఉదయం 6. 30 నుంచి 11.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తామన్నారు. ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేసి సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తామని వివరించారు.మధ్యాహ్నం 12.30 గంటల నుంచి భక్తులను దర్శనానికి అనుమతిస్తామని వెల్లడించారు. తిరుమంజనం సందర్భంగా జూలై 4న తిరుప్పావడ సేవ , ఆర్జిత కల్యాణోత్సవం సేవను రద్దు చేసినట్లు టీటీడీఅధికారులు వివరించారు.

దళిత ఎస్ఐ శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకోవటానికి కారకులైనవారిని వెంటనే సస్పెండ్ చెయ్యాలి

- దళితుడంటే ఇంత చిన్నచూపా..!

- అంబేద్కర్ యువజనసంఘం రాష్ట్రకన్వీనర్ దమళ్ళసత్యం,జి.శ్రీనివాస్

ఖమ్మం, జులై 2 : (నేటినిజం ప్రతినిధి): అశ్వరావుపేట ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ ఆత్మహత్య యత్నానికి కారణమైన అధికారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ దమళ్ళ సత్యం, శ్రీనివాస్ లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ..అశ్వరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న నిస్వార్థపరుడైన శ్రీరాముల శ్రీనివాస్ పై ఉన్నత అధికారులతో పాటు నలుగురు కానిస్టేబుల్ ల వేధింపుల వల్ల మానసికంగా కృంగిపోయి ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్నాడని ఆవేదన వ్యక్తపరిచారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లాలోని అశ్వరావుపేట పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ ప్రజాదరణ పొందుతూ సేవలందించిన ఒక దళిత ఎస్ఐ పై కక్ష సాధింపు చర్యగా కుల వివక్షత వేధింపులు చేయడం బాధాకర విషయమని అన్నారు. దళిత ఎస్ఐ పై కుల వివక్షత చూపిస్తూ తన ఉద్యోగ బాధ్యతలు సక్రమంగా నిర్వహించకుండా మానసిక ఒత్తిళ్లు గురిచేస్తున్న అశ్వరావుపేట పోలీస్ ఉన్నతాధికారులపై, ఆ నలుగురు కానిస్టేబుల్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ యాక్టు పెట్టి విధుల నుంచి బహిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని దళిత సంఘాలతో ఉద్యమానికి సిద్ధమవుతామని వారు హెచ్చరించారు.

రేణుక ఎల్లమ్మను దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, జులై 2 (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణంలో మహాలక్ష్మి వీధిలోని గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రేణుక ఎల్లమ్మ తల్లి ,బద్ది పోచమ్మ బోనాల మహోత్సవంలో ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి ఆది శ్రీనివాస్ పట్టు వస్త్రాలు సమర్పించారు. అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అమ్మవారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు ప్రజలుపాడి పంటలతో ఆనందంగా ఉండాలని వేడుకొన్నారు. అనంతరం ప్రభుత్వ విప్ ను సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు.

చెన్నైలో క్యాప్‌జెమినీ విస్తరణ - అత్యాధునిక సౌకర్యం అభివృద్ధి- మూడేళ్లలో వెయ్యి కోట్ల పెట్టుబడి

హైదరాబాద్, జులై 2 : క్యాప్‌జెమినీ చెన్నైలో అత్యాధునిక సౌకర్యాన్ని అభివృద్ధి చేస్తుంది. స్థానిక ప్రతిభకు సాధికారత కల్పించడంతో పాటు తమిళనాడులో ఆవిష్కరణ, వృద్ధి, స్థిరత్వాన్ని మరింత పటిష్టం చేసే లక్ష్యంతో కంపెనీ రాబోయే మూడేళ్లలో రూ.వెయ్యి కోట్ల పెట్టుబడి పెట్టనుంది. ఐదు వేల సీట్లతో ఏప్రిల్ 2027లో ఇది పూర్తవుతుంది. క్యాంపస్ అధునాతన సమర్థవంతమైన సాంకేతికతలను ఏకీకృతం చేస్తుంది. రీసైకిల్ చేసిన పదార్థాలను ఉపయోగించనుంది. నిర్మాణ సమయంలో వర్షపు నీటి సేకరణ చేస్తుంది. పునరుత్పాదక ఇంధన వనరుల ద్వారా ఆధారితమైన ఈ గ్రీన్ క్యాంపస్ స్థిరమైన వ్యాపార పద్ధతుల పట్ల క్యాప్‌జెమిని నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి మూడు కోట్లు ఇవ్వనుంది. ఆరు లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్న ఇది దక్షిణ భారతదేశంలోని అగ్రశ్రేణి ప్రతిభావంతులకు ప్రధాన గమ్యస్థానంగా మారనుంది. అత్యాధునిక ఐటీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌తో అమర్చబడింది. ఇది ఆర్థిక సేవలు, ఇంజనీరింగ్, డిజిటల్, క్లౌడ్, ఏఐ తదితర క్యాప్‌జెమిని విభిన్న నిపుణుల బృందాలకు మద్దతు ఇస్తుంది. ఇది అధునాతన ఇంజనీరింగ్ ల్యాబ్‌లు, కస్టమర్ అనుభవ కేంద్రాల కోసం ప్రత్యేక పాడ్‌లు, ప్రత్యేకమైన ఆన్‌బోర్డింగ్ గదులను కలిగి ఉన్న సహకార, ఆకర్షణీయమైన పని వాతావరణాన్ని ప్రోత్సహిస్తుంది. వెల్‌నెస్ సెంటర్‌లు, టౌన్ హాల్స్, వ్యాయామశాలలు, ఆధునికీకరించిన ఫలహారశాలలు ఉద్యోగుల శ్రేయస్సును మెరుగుపరచడానికి, అనుకూలమైన పని వాతావరణాన్ని సృష్టించడానికి రూపొందించబడ్డాయి. ఈ సందర్భంగా క్యాప్‌జెమినీ ఏపీఏసీ, మిడిల్ ఈస్ట్ కార్పొరేట్ రియల్ ఎస్టేట్ సర్వీసెస్ వైస్ ప్రెసిడెంట్, హెడ్ విజయ్ చంద్రమోహన్ మాట్లాడుతూ చెన్నైలో మా కొత్త నిర్మాణాన్ని ప్రారంభించినందుకు సంతోషిస్తున్నామన్నారు. ఈ పెట్టుబడి మా అంకితభావాన్ని ప్రదర్శిస్తుందని తెలిపారు.

వ్యవసాయంలో 'నిశ్శబ్ద విప్లవం'- రాశి మిత్ర సహకారంతో ఆధునిక పద్ధతులు- ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో సమూల మార్పులు

హైదరాబాద్, జులై 2 :వ్యవసాయంలో నిశ్శబ్ద విప్లవం చోటు చేసుకుంది. సంప్రదాయ వ్యవసాయంలోని సంక్లిష్టతలకు ఇది స్వస్తి పలికేలా చేసింది. ఆధునిక వ్యవసాయ పద్ధతుల వైపు వెళ్లేలా చేసింది. దీంతో రైతులు అధిక దిగుబడులు సాధించారు. అధిక లాభాలను చవిచూశార. ఇదంతా 'రాశి మిత్ర' సహకారంతో సాధ్యమైంది. ఇప్పుడు రాశి మిత్రతో అడుగులు వేసేందుకు రైతులు ముందుకు వస్తున్నారు. రాశి మిత్ర అర్ధ శతాబ్దపు వారసత్వం, విశిష్ట భారతీయ వ్యవసాయ సంస్థ రాశి సీడ్స్ చొరవ.. అధిక నాణ్యత గల హైబ్రిడ్ విత్తనాలను ఉత్పత్తి చేయడంలో ప్రత్యేకత కలిగి ఉంది. రాశి మిత్ర రైతులతో విజ్ఞానాన్ని పంచుకోవడం ద్వారా వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టింది. వ్యక్తిగత మార్గదర్శకత్వం ద్వారా పంట దిగుబడి, లాభదాయకతను పెంచడానికి రైతులకు నిపుణుల సలహాలు, అధునాతన వ్యవసాయ పద్ధతులు అందేలా రాశి మిత్ర సహకరిస్తుంది. రాశి మిత్ర సమిష్టి ప్రయత్నాలు సమాజాన్ని సుసంపన్నం చేయడానికి ఎంతగానో తోడ్పడ్డాయి. రాశి మిత్ర ప్రభావం మరింత స్పష్టంగా కనిపిస్తుంది. దీంతో దేశవ్యాప్తంగా పది వేల మంది రైతులు రాశి మిత్రలో నమోదు చేసుకున్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగంలో సానుకూల మార్పులకు ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలుస్తుంది. రైతు అశోక్ పదేళ్ల అంకితభావం, ఆచరణాత్మక జ్ఞానంతో అద్భుతమైన విజయాన్ని సాధించారు. స్థానికంగా లెజెండ్‌గా ఎదిగారు. ఇటువంటి ఎన్నో విజయగాథలు ఉన్నాయి. ఈ సందర్భంగా రాశి సీడ్స్ కాటన్ బిజినెస్ మార్కెటింగ్ హెడ్ సత్యనారాయణరావు హెచ్‌జీ మాట్లాడుతూ అశోక్ వంటి రైతుల సానుకూల అభిప్రాయాలను గుర్తించామన్నారు. రాశి మిత్రలో నమోదు చేసుకున్న రైతుల వ్యవసాయ నైపుణ్యాన్ని పెంపొందించడమే కాకుండా పర్యావరణ వ్యవస్థను సానుకూలంగా ప్రభావితం చేస్తున్నామని తెలిపారు. ఇది ఒక మంచి కోసం రైతులు తమ అభిప్రాయాలు పంచుకోవడానికి అవకాశం కల్పిస్తుందన్నారు. అశోక్ లాంటి రైతులను అంబాసిడర్‌లుగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమం ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ రాయబారులు విజయ గాథల ద్వారా తోటి రైతులతో అనుభవాలను పంచుకుంటారని తెలిపారు. ఈ విధానం స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహిస్తుందన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఐక్యతను పెంపొందిస్తుందని చెప్పారు. రాశి మిత్ర రైతులకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. తెలంగాణాలోని ఆదిలాబాద్ జిల్లాకు చెందిన రైతు అశోక్ మాట్లాడుతూ పదేళ్ల రాశి మిత్ర మద్దతుతో ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలంబించానని తెలిపారు.

Printed, Published and owned by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana.
Published at SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana.'Editor: B. Devadas.
RNI No.52865/93. E-mail :netinijam93@gmail.com.